రానున్న ఎన్నికలకు పంచముఖ వ్యూహంతో వెళ్తాం

విశాలాంధ్ర-వేంపల్లె: రానున్న ఎన్నికలకు కాంగ్రెస్‌పార్టీ పంచముఖ వ్యూహంతో ముందుకు వెళ్తామని ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలకు ఆరు సూత్రాల అమలుకు సంబంధించి మేనిపెస్టోను సిద్దంచేశామన్నారు. గెలుపే ధ్యేయం ముందుకు వెళతామని, ఆ మేరకు పార్టీ శ్రేణులకు దశాదిశా నిర్దేశిస్తామన్నారు. 2006లో బ్రహ్మసాగర్ పూర్తయినా ఇంత వరకు వైసీపీ ప్రభుత్వం ఎకరానికి కూడా నీరివ్వలేద న్నారు. రిజర్వాయర్ కట్టను రూ.48కోట్లతో మరమ్మతులు చేపట్టిన లీకేజీ ఆగలేదన్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన బి మఠంలో భక్తులకు కనీసం బస్టాండు లేకపోవడం శోచనీయమన్నారు. 2024లో మైదుకూ రు అసెంబ్లీ నుంచి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-కాశినాయన : కాశి నాయన మండలం రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కవిత, తిరుపేలయ్య, మహమ్మద్ యాసిన్ లు విద్యారంగానికి అందించిన సేవలు ప్రశంసనీయమని మండల విద్యాశాఖాధికారిని నిర్మల పేర్కొన్నారు. గురువారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను హెచ్.ఎం. రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఎం.ఈ.ఓ నిర్మల ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో ఎం.ఈ.ఓ నిర్మల మాట్లాడుతూ బోధనా పటిమ కలిగిన ఉపాధ్యాయులు తిరుపేలయ్య,యాసిన్,కవితలు బదిలీ కావడం విద్యార్థులకు తీరని లోటు అంటూ ప్రశంసించారు. బదిలీపై వెళ్లినా కొత్త పాఠశాలలో సైతం చక్కగా బోధించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని ఎం.ఈ.ఓ తెలిపారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ మాట్లాడుతూ రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. తమకు సన్మానం చేసిన ఎం.ఈ.ఓ మరియు ఉపాధ్యాయ బృందానికి ఉపాధ్యాయులు కవిత, తిరుపేలయ్య, మహమ్మద్ యాసీన్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, సురేష్ కుమార్, మహేష్ కుమార్,విజయలక్ష్మి, పరిమళ జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

27న జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బాషా అథ్లెటిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదిన ఆదివారం ఉదయం పట్టణంలోని స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంగా జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ కార్యదర్శి వై.అహ్మర్ బాష, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు బసిరెడ్డి వీరకళ్యాన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 14సంవత్సరాలలోపు బాలబాలికలకు 60, 600మీటర్లు కిడ్స్ జావెలిన్, 16సంవత్సరాలలోపు బాలబాలికలకు 100, 300, 800మీటర్ల షార్ట్‌పుట్ డిస్కస్ త్రో జావలిన్, 18సంవత్సరాలలోపు బాల బాలికలకు 100, 200, 400, 800, 1500మీటర్ల షాట్‌పుట్ డిస్కస్ త్రో జావెలిన్, 20సంవత్సరాలలోపు స్త్రీ, పురుషులకు 100, 200, 400, 800, 1500మీటర్ల షార్ట్‌పుట్ డిస్కస్ త్రో జావెలిన్ త్రో లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించబడుతుందని, ఇందులో కడప జిల్లా వారు ఎవరైన పాల్గొనవచ్చుని అన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తమ వయస్సు ధృవీకరణ పత్రములు, డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్స్ లేదా ఆధార్‌కార్డు తీసుకోని రావాలని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని సెప్టెంబర్‌లో ఏలూరులో జరగబోయే ఆంధ్రప్రదేష్ స్టేట్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపీయన్‌షిప్‌కు ఎంపిక చేయబడతారని అన్నారు. మరిన్ని వివరాలకు 80198 80995అనే నంబరుకు సంప్రదించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

మాజీ కౌన్సిలర్లపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృత నగర్‌లో వరలక్ష్మి, ఫరీదా, గౌసియా మరియు సారా అనే మహిళలకు అమృతనగర్‌లో స్థలాలు, దొంగ పట్టాలు ఇచ్చిన మాజీ కౌన్సిలర్లు శ్రీరామ ఓబులేసు అలియాస్ (నన్నేసు) మరియు గడ్డం నరసింహులుపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో స్థానిక బాధిత మహిళలతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ మహిళలను నమ్మించి మోసం చేసి డబ్బు తీసుకొని దొంగ పట్టాలు సృష్టించి ఎమ్మార్వో సంతకం ఫోర్జరీ చేసి ఆయా పట్టాలు అందించడంతో విశయం తెలసుకున్న మహిళలు డబ్బులు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేయడంతో మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని మాజీ కౌన్సిలర్లు నన్నేసు, గడ్డం నరసింహులు పేర్కొనడం వెనుక ఈ కౌన్సిలర్ల వెనుక ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అండదండలు అందిస్తున్నాడని అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. బాధిత మహిళలను పోలీసు అధికారులు న్యాయం చేయాలని కోరారు.

ప్రతిభా జూనియర్ కళాశాల ఆద్వర్యంలో త్రివర్ణ పతాకాలతో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - రాయచోటి క్రైమ్ : చంద్రయాన్ 3 విజయంతో ప్రపంచ దేశాలలో భారత దేశం గొప్ప కీర్తిని సాదించడం జరిగిందని ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్, మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి అన్నారు. చంద్రయాన్ 3 విజయవంతం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పుర ప్రజలతో కలిసి ఆ కలశాల విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీ వారి కళాశాల నుండి బస్టాండ్ మీదగా నేతాజి కూడలి వరకు కొనసాగింది. అక్కడ మానవహారంగా నిలబడి చంద్రుని పై భారత ఖ్యాతిని నిలిపిన ఇస్రో శాస్త్రవేత్తలకు విజాయాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మన ఇస్రో శాస్త్రవేత్తలు సంవత్సరాల తరబడి కష్టపడి చంద్రయాన్ 2 విజయవంతం కాక పోయినప్పటికీ ఎక్కడ కుడా నిరుత్సాహం పడకుండా మళ్లీ చంద్రయాన్ 3 విజయవంతం కావడం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ అధ్యక్షులు చింతం వెంకట్రామి రెడ్డి, గౌరవసలహదారుడు వెంకటరమణ, జిల్లా కమిటి సభ్యులు బ్రహ్మానందం రెడ్డి, కో చైర్మన్ షకీల్, దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధికారప్రతి నిధి పెదబల్లి నాగభూషణం, భాజాపా నాయకులూ రాజశేఖర్ రెడ్డి, వెంకటరామ రాజు, రమేష్ రెడ్డి, రవి, కళాశాల యాజమాన్యం చంద్ర ఓబుల్ రెడ్డి, మధు, అంజి, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేసిన వీఆర్‌ఏలను తక్షణం విడుదల చేయాలి

'ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం' డిమాండ్

విశాలాంధ్ర-అట్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న చిరుద్యోగ ఎలైన వీఆర్‌ఏలను రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉన్న వీఆర్‌ఏ లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించి తమ ఆధీనంలో ఉంచుకోవడం అన్యాయమని వీరిని తక్షణం విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లిపోగు నాగేశం డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ 25.08.2023. ఛలో విజయవాడ కార్యక్రమమునకు వీఆర్‌ఏలు బయలుదేరి వెళుతుంటే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధించి అరెస్టు చేసి విజయవాడకు వెళ్ళనివ్వకుండా అడ్డుకోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రాన్ని కాపాడండి- దేశాన్ని రక్షించండి

సీపీఐ బస్సు జాతకు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-బద్వేల్ : గురువారం బద్వేల్ నగరంలో విద్యార్థులతో కలిసి సిపిఐ రాష్ట్ర బస్సు జాత 30వ తారీఖున కడపకు రానున్న సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు మాట్లాడుతూ ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నేతృత్వంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతకు కడప జిల్లా విద్యార్థులు పూర్తి సంఘీభావం మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఇవాళ బిజెపి ప్రభుత్వం దేశంలో ఫాసిస్ట్ భావజాలానికి బ్లూ ప్రింట్ అయిన నూతన విద్యా విధానంను తీసుకువచ్చి విద్యను పూర్తిగా కాషాయకరణను మార్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని, దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులలో విద్యార్థి నాయకులుగా ఉన్నటువంటి భగత్ సింగ్ చరిత్రను విద్యార్థుల పాఠాలు నుంచి తీసివేసి దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనకుండా బ్రిటిష్ వారికి వత్తాసుగా పనిచేసిన సావర్కర్ చరిత్రను పాఠ్యాంశాల్లో తీసుకురావడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని జీవో 117 తక్షణమే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే జీవో నెంబర్ 117కు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వలరాజు, నాయకులు వర్ధన్, రఫీ, మల్లికార్జున పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం చేయూత నివ్వాలి: సర్పంచ్

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లె మండలం, చిన్నగొల్లపల్లె గ్రామంలో రైతులు 3 వందల ఎకరాల సజ్జ పంట, వేరుశనగ, వరి వంటి పంటలు పెట్టి, వరుణుడు కరుణించక పంటలు ఎండి పోయాయి. రైతుల బాధలు చూడలేక పోతున్న రైతాంగానికి ప్రభుత్వం చేయూత నిచ్చి రైతులను ఆదుకోవాలని సర్పంచ్ జయచంద్ర వాపోతున్నారు. రోళ్ళమడుగు మంచినీటి పైపులైన్‌కు త్వరగా నిధులు మంజూరు చేసి సుండుపల్లె, వీరబల్లి మండలాల దాహార్తి తీర్చాలని ఇదేవిధంగా ఝరికోన ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి దిగువ ప్రాంతంలో ఉన్న సుండుపల్లె రైతాంగాని ఆదుకోవాలని పాలకుల కు విజ్ఞప్తి చేసారు. రాయలసీమలో వర్షాలు కురువక తాగునీరు, సాగునీటి సమస్యలపై దృష్టి సారించికపోతే ఎడారి ప్రాంతంలో జీవరాశి జీవించలేదని ఈవిధంగా తేలియజేస్తున్నా పింఛా డ్యాం ,అన్నమయ్య ప్రాజెక్టు ఉండి ఉంటే నీటి సమస్య తలెత్తేది కాదని కొంతవరకు ప్రజలు చెబుతున్నారు. మంచినీటి సౌకర్యం కోసం గ్రామాలకు నిధులు వెనువెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాని సర్పంచ్ కోరడం జరిగింది అన్నారు.

జోన్-పరిధిలో 143 జిఓ ప్రకారం పలు క్యాడర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర:-కడప: కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో పలు క్యాడర్లకు లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ జరిగిందని రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ గురువారం విశాలాంధ్రతో మాట్లాడుతూ 143 జిఓ రేషలైజేషన్ ప్రకారం ప్రతి పి హెచ్ సి లో సిబ్బంది వివిధ క్యాడర్లకు సంబంధించి 14 .మంది సిబ్బంది ఉండాలని తెలిపారు. వారు మాట్లాడుతూ మొదటి రోజు ఎంపీ హెచ్ ఎస్ ఫిమేల్-242 పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు.34 పబ్లిక్ హెల్త్ సర్వీస్ మరియు హెల్త్ ఎడ్యుకేటర్స్ పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు.రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ఈ కౌన్సెలింగ్ లో మొదటగా గ్రీవెన్సిస్ కి మొదటి ప్రాధాన్యతగా తీసుకొని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పతిధిలో ఫిమేల్ మల్టి పర్పస్ హెల్త్ సూపర్ వైసర్ లకు మరియు పి హెచ్ ఎన్ ల్లకు కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, జోనల్ మలేరియా డిపార్ట్మెంట్ ఎడి త్యాగరాజు, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి , సీనియర్ అసిస్టెంట్లు అతావుల్లా ,బత్తినయ్య, వనీసా, ప్రసాద్,ఏ యెస్ ఓ కరుణాకర్, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న దోపిడీ దొంగలు

- మాధవరంలో ఇంట్లో చోరీ- అయోమయంలో ప్రజలు
- బీట్‌లు పెంచి చోరీలు అరికట్టాలి - మండల ప్రజలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామం మద్యం షాపుకు వెళ్లే మొదటి వీధిలో ఎర్రబాబు వెంకటసుబ్బయ్య ఇంట్లో బుధవారం అర్ధరాత్రి దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ఇంట్లో చొరబడి 30,000 నగదు బంగారు చిన్న వస్తువులు రెండు తులాలు దోపిడీ చేసినట్లు బాధితులు వెంకట సుబ్బయ్య ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు ఇంట్లో ఉన్న మూడు సూట్ కేసులను సమీపంలో ఉన్న కాలువలో పగలగొట్టి ఎక్కడపడితే అక్కడ చల్లా చదురుగా విసిరివేయడంతో అందులో ఉన్న ఇంటి పత్రాలు కొన్ని డాక్యుమెంట్స్ దెబ్బతిన్నవి ఇంటి యజమాని మెడపై నిద్రిస్తున్నడంతో దొంగతనం చేసేందుకు దొంగలకు అనువుగా మారిందని అలాగే అదే వీధిలో మరో ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించగా మేలుకొని ఉండడంతో ముగ్గురు దొంగలు పలారినట్లు స్థానికులు తెలిపారు అలాగే ఓ చిల్లర దుకాణంలో దోపిడీ చేసేందుకు ప్రయత్నించినట్టు సమాచారం. నెల క్రితం పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో గండికోట హేమంత్ దుకాణంలో పైరేకులు పగులకొట్టి దాదాపు రూ.30వేలు విలువ చేసే నగదు, వస్తువులు, నూనె ప్యాకెట్లు, సబ్బులు, నిత్యావసర సరుకులు దోచుకెళ్లినట్లు దుకాణ యజమాని గతంలో ఫిర్యాదు చేశాడు. అయినా వరుస దొంగతనాలపై పోలీసులు విచారణ చేపట్టాలని ఒంటిమిట్ట మండల ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనపై ఏఎస్ఐ శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- కడప : భారత్ చంద్రయాన్ -3 ను దిగ్విజయంగా చంద్రు ని పై ప్రయోగించిన సందర్భంగా సిద్దవ టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11 వ పటాలము నందు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జాఫర్ మాట్లాడుతూ చంద్రయాన్-3 ను చంద్రుని దక్షిణ ధ్రువంలో ప్రయోగించిన మొదటి దేశంగా భారతదేశం ఘనత సాధించిందని చెప్పారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సమీర్ భాష మాట్లాడుతూ చంద్రుని దక్షిణ ధ్రువం మీద రష్యా ప్రయోగించిన లూనార్- 25 విఫలమైన సందర్భంలో మన దేశం ప్రయోగించిన "విక్రమ్" ను విజయవంతంగా ల్యాండ్ చేయడంలో ఇస్రో శాస్త్రవేత్తలు జయప్రదమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యస్.యం. డి జాఫర్ సార్ ఉపాధ్యాయులు నాగముని రెడ్డి, సమీర్ భాష సుబ్బరాయుడు, రవి, రమణయ్య, చంద్ర, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ సిరాజుల్లా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీఎన్ఆర్టీఎస్ సభ్యులు చేసిన మేలు జీవితంలో మరచిపోను

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విశాఖ పట్నం ఎంవిపి కాలనీకి చెందిన కె.కె. దుర్గ ఏడాదిన్నర క్రితం కువైటీ ఇంట్లో హౌస్ మెయిడ్ పని నిమిత్తం కువైట్ వచ్చింది. వచ్చినప్పటి నుంచి సినిమా కష్టాలే అయినా కుటుంబ సభ్యుల ఉజ్వల భవిష్యత్తు కొరకు కష్టం ఉన్న భరిస్తూ వచ్చింది. గత 2 నెలల నుంచి కొట్టడం తిట్టడం ఎక్కువ అయింది. సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కువైట్‌లో సమస్యలలో ఉన్న తెలుగు వారిని ఆదుకుంటు న్నారని తెలిసి కువైట్ ఇంటి నుంచి 5 రోజుల క్రితం పారిపోయి వచ్చి కువైట్ వైకాపా కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డిని కలిసి తన కష్టాలు వివరించి నన్ను ఇండియాకు పంపమని అభ్యర్థన చేయగా వెంటనే స్పందించి ఎంబసి అధికారులతో మాట్లాడి ఏపీఎన్ఆర్టీఎస్ ప్రొవిజనల్ కో ఆర్డినేటర్ ప్రొద్దుటూ రు బాషా చేత ఎంబసీకి పంపించి కువైటీని ఎంబసీ అధికారులు పిలిపించి ఆమె పాస్పోర్ట్ ఇప్పించడం జరిగింది. బాలిరెడ్డి మాట్లాడుతూ 5 రోజులు ఆమెను ఉండేందుకు భోజన వసతి కల్పించిన ప్రొద్దుటూరు బాషా ను అభినందించి ఎంబసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బాధితురాలు కె.కె. దుర్గ మాట్లాడుతూ నేను ప్రాణాలతో కువైటీ ఇంటి నుంచి బయట పడతానని అనుకోలేదు. జీవితాంతం ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానని ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్, సీఈఓ హేమలత, డైరెక్టర్ ఇలియాస్, ముఖ్యంగా నన్ను అన్ని విధాలా ఆదుకున్న బాలిరెడ్డికి, ప్రొద్దుటూరు బాషాకి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న కాలనీలో ఇరువర్గాల బాహాబాహీ

ఆక్రమణను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రం లోని నూలివీడు మార్గంలోని నల్లగుట్ట జగనన్న కాలనీలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి బాహాబాహీకి దిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. వెంటనే సమాచారం అందుకున్న తాసిల్దార్ దైవాదీనం ఆర్.ఐ బాలాజీ,విఆర్వో రవీంద్రారెడ్డి, పోలీసులను సంఘటన స్థలానికి పంపించి పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేశారు.రెవెన్యూ అధికారులు కథనం మేరకు గతంలో ప్రభుత్వ భూమిలో మామిడి మొక్కలను నాటి ఆక్రమించిన ప్రభుత్వ స్థలాన్ని వెనక్కు తీసుకున్న రెవెన్యూ యంత్రాంగం జగనన్న కాలనీ నిమిత్తం లేఔట్లు వేసి పట్టాలతో ఇంటినిర్మాణం కోసం లబ్ధిదా రురాలకు భూమిని చూపించారు. అయితే లబ్ధిదారుల లేఔట్లలో ప్రక్కనే వున్న భూ యజమాని అధికారుల ఆదేశాలను భేఖాతారు చేస్తూ లబ్దిదారు రాలకు ఇచ్చిన భూమిని చదును చేసి ఆక్రమణకు తెగబడ్డారన్నారు.దీంతో లబ్దిదారురాలు ఎదురు తిరగ్గా ఆక్రమణదారుడు కొడవళితో దాడి చేసేందుకు ప్రయత్నించాడని తెలిపారు.వెంటనే అప్రమత్తమైన రెవెన్యూ యంత్రాంగం పోలీసుల సాయంతో ఆక్రమణ భూమిని ఖాళీ చేయించి లబ్దిదారురాలకు అప్పజెప్పారు. రెండు వర్గాల మధ్య గొడవ పెరగడంతో లబ్దిదారురాలైన ఓ మహిళకు స్వల్పగాయా లు కావడంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు.

నేటి నుంచి నేత్రదాన పక్షోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: సృష్టిలో నేత్రదానం మహోన్నతమైనదని, మరణించిన తర్వాత కూడా చేయగల గొప్పదానం నేత్రదానమే అంటారు. మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేయడం ద్వారా ఇతరులకు చూపు ప్రసాదించే పుణ్య కార్యక్రమం అని కూడా అంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించేందుకు నేత్రచికిత్సాలయాలు, స్వచ్ఛంద సంస్థలు సిద్ధమయ్యాయి. ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా అంధత్వాన్ని నివారించే ఉద్దేశంతో చేపట్టనున్నారు. 15రోజుల పాటు ఈ నేత్రదాన కార్యక్రమాలకు పలు స్వచ్ఛంద సంస్థలు వారి సహకారాన్ని అందించేం దుకు శ్రీకారం చుట్టాయి. ప్రతి ఏడాది 1.2 మిలియన్ల ప్రజలు కంటి చూపు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. అదే విధంగా 60శాతం 12సంవత్సరాల వయసులోపు పిల్లలకు సమస్య జటిలంగా ఉండటంతో వాటిని సమర్థవంతంగా నిరోధించేందుకు ఇటువంటి కార్యక్రమాలు శుక్రవారం నుంచి పెద్దఎత్తున నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు కసరత్తు చేస్తున్నాయి. ఇందులో పులివెందులకు చెందిన స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఓ అడుగు ముందుకేసిం ది. ఆ మేరకు సేవా సమితి అధ్యక్షుడు రాజు బుధవారం నేత్రదాన ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రాలను ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నేత్రదానం చేయడానికి వయ సుకు పరిమితులులేదన్నారు. ఒక వ్యక్తి రెండు కళ్లను దానం చేయడం ద్వారా ఇరువురికి కంటి చూపు వస్తుందన్నారు.నేత్రదానం చేస్తున్నట్లు ప్రకటించినా ప్రకటించ`కపోయ ఇనా కళ్లను దానం చేసే అవకాశం ఉందన్నారు. కళ్లజోడు పెట్టుకునే వారు, బిపి, షుగర్ ఉబ్బసం వ్యాధులు ఉన్న వారు, కంటి శుక్లాల ఆపరేసనన్ చేయించు కున్న వారు కూడా నేత్రాలను దానం చేసే అవకాశం ఉందన్నారు.నేత్రదాతనంపై నెలకొన్న అపోహలను తొలగించేందుకు నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నా రన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా రాజు కోరారు.

మదినాపురంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

పరస్పరం కత్తులతో దాడి- 7 మందికి గాయాలు

విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లె మండ లం చింతల మదు గుపల్లి సమీపంలోని మదినా పురంలో గురువారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పరస్పరం కత్తులతో దాడి చేసుకున్న ఈ ఘటనలో మొత్తం 7 మంది గాయపడ్డారు. మదినాపురంలో గుజిరిదర్బార్, అదే గ్రామానికి చెందిన చిన్నకాశింల మధ్య స్థల వివాదం ఉంది. ఈ విషయమై ఇరువర్గాల మధ్య మాటామాట పెరిగి గొడవ వరకు దారితీసింది. దర్బార్ కుమారుడు నాజర్ బాషా ప్రత్యర్థులపై కత్తితో దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో చిన్నకాశిం, ఉమర్‌బాషా, అహ్మద్, మహ్మద్‌రఫిలు కత్తిపోట్లకు గురయ్యారు. అలాగే మరో వర్గానికి సంబంధించి మరో ముగ్గురు గాయ పడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఇరువర్గాలను చెదరగొట్టడంతో పరిస్థితి కాస్త అదుపు లోకి వచ్చింది. గాయపడిన వారిని మొదట స్థానిక ప్రభుత్వా సుపత్రికి పంపించారు. అనంతరం మెరుగైన వైద్యంకోసం కడప కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపల్‌నాయక్ ఈ సందర్భంగా వెల్లడించారు.

జూదరుల అరెస్టు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం నిడెల్ల గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి వెనుక వైపు కంపచెట్ల మధ్య పబ్లిక్ స్థలంలో గురువారం నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రోషన్ తెలిపారు. ఈ విషయాన్ని గురువారం ఆయన అక్కడి పోలీస్‌స్టేషన్‌లో వివరించారు. ఆ వివరాలిలా వున్నాయి. నిడెల్ల ఆంజనేయస్వామి వెనుకభాగంలో కంపచెట్లలో జూదమాడు తున్నట్లు కచ్చితమైన సమాచారం వచ్చింది. దీంతో ఆయన పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిశీలించగా నలుగురు వ్యక్తులు కనిపించారు. వారిని విచారించగా జూదమాడుతున్నట్లు అంగీకరించారు. ఆ నలుగురిని అరెస్టు చేయడంతో పాటు 52 పేక ముక్కలు, రూ.22110లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు రోషన్ వెల్లడించారు. అసాంఘిక కార్యకలాపాల గురించి 9121100613 సెల్ నంబరుకు సమాచారం అందిస్తే తాము కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఆ మేరకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

పట్టణంలో అత్యంత వైభవంగా ఊరేగింపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్యస్వామి 22 వ ఆరాధన మహో త్సవాల సందర్భంగా గురువారం రైల్వే కోడూరు టౌన్ లో వెంకయ్యస్వామి ప్రతిమ ను భక్తి శ్రద్ధలతో ట్రాక్టర్ లో ఏర్పాటు చేసి అత్యంత వైభవంగా ఊరేగించారు. స్వామి ముందు భాగంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు అద్వర్యంలో రమణయ్య దాసు, ఈశ్వరయ్య దాసు,రాజయ్య దాసు శిష్య బృందం రెడ్డివారిపల్లి వారిచే వేసిన పండరి భజన కార్యక్రమాలు పలువురి ఆకట్టుకున్నాయి. కీ.శే. బత్తిన రాజగోపాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా వీరి ధర్మపత్ని సునీతమ్మ కుమారులు శ్రీకాంత్ రెడ్డి, శశికుమార్ రెడ్డి,కుమార్తె శ్రీలత భర్త ముద్దా వెంకటసుబ్బారెడ్డి రాఘవరాజుపురం వారి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయప్రకాష్ నారాయణ వర్మ, మాజీ ఎంపిటిసి బత్తిన ఆనంద్ యాదవ్, బిసి నాయకులు పొన్ను రంగన్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు కారుమంచి చంద్రయ్య, కోశాధికారి గౌనూతల ప్రభాకర్, ఉపాధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి జ్ఞానగారి రఘురామయ్య, ఉపకార్యదర్శి చింతల శివకుమార్, కొండేటి మోహన రంగయ్య, చీర్ల సుబ్రమణ్యం తదితరులు ఊరేగింపులో పాల్గొని విజయవంతం చేశారు.

చంద్రయాన్ -3 సక్సెస్ చారిత్రాత్మకం

విశాలాంధ్ర-సుండుపల్లె : చంద్రయాన్ 3 విజయవంతం కావడం ఒక చారిత్రాత్మక విజయానికి చిరునామా అని మాజీ జెడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ తెలిపారు. గురు వారం సుండు పల్లి మండల కేంద్రంలోని ది హరిజన్ స్కూల్, ఎంకెఆర్ జూనియర్ కళాశాలలో చంద్రయన్ 3 విజయవంతంపై సమావే శాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేశం కోసం పనిచేస్తున్న శాస్త్రజ్ఞుల విలువలను ప్రజలకు తెలియజేశారు. అలాగే చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో గురువారం వశిష్ట స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి రవినాయక్ పాల్గొన్నారు. చిన్నప్పటినుండే శాస్త్రీయ విలువలను విద్యార్థులకు తెలియజేయాలని ఆయన కోరారు. అతి తక్కువ ఖర్చుతో చంద్రయాన్ ను విజయవంతం చేసిన ఏకైక దేశం భారతదేశం అని గర్వంగా తెలియజేశారు.

చంద్రయాన్ 3 విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర -మదనపల్లి : ప్రపంచ వ్యాప్తంగా ఎదురు చూస్తున్న చంద్రయాన్ 3 ప్రయోగం బుధవారం విజ యవంతం కావడంతో భారతదేశ యొక్క విశిష్టత సువర్ణ అక్షరాల చేత చరిత్ర లిఖించబడ్డాయి ఈ సందర్భంగా మదనపల్లి విజయ భారతి స్కూల్ కరస్పాండెంట్ సేతు ఆధ్వర్యంలో చంద్ర యాన్ 3 విజయోత్సవరాలని గురువారం సొసైటీ కాలనీ పాఠశాల నుంచి బెంగళూరు రోడ్ అనిబీసెంట్ సర్కిల్ పైనుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా వేలాది మంది విద్యార్థులు జాతీయ జెండాను చేతబట్టి మా తుఝే సలాం అంటూ విద్యార్థుల తమ మాతృ భూమిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సేతు , మున్సిపల్ చైర్మన్ మనోజా కిరణ్ రెడ్డి చల్లపల్లి నరసింహారెడ్డి, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

నూతన పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను వాకర్స్ సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

విశాలాంధ్ర- కడప : నగరంలో జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను వాకర్స్ సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా ఎస్.పి అన్బురాజన్ ఒక ప్రకటనలో సూచించారు. ఇటీవల పలువురు పెరేడ్ గ్రౌండ్ లో తాము నడక, ఇతర వ్యాయామాలు చేసేందుకు వినియోగించుకోవడానికి వీలుగా అనుమతి ఇవ్వాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్.పి వాకర్స్ గ్రౌండ్ ను వినియోగించుకోవాలని, ప్రజలు తమ ఆరోగ్య సంరక్షణకు నడక, ఇతర వ్యాయామాలు చేయాలని సూచించారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మీనాపురం గ్రామంలో గత నెలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నపుడు ఆ గ్రామ ప్రజలు రోడ్డు సమస్య ఉందని తెలిపారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే రాచమల్లు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిదుల కింద రూ.15లక్షలతో సిమెంట్ రోడ్డుకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజికవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలో నియోజికవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ గురుస్వామి, ఎంపీటీసీ పేరం సునీత, బ్రహ్మానందారెడ్డి, వార్డు మెంబర్ లక్ష్మినారాయణరెడ్డి, వైకాపా నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

హెచ్ఐవి నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం హెచ్ఐవి నియత్రణపై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు పులివెందుల కమ్యూనిటీ డెవలప్‌మెంటు సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్‌డబ్ల్యు, ఎమ్ఎస్ఎమ్‌లు పడున్న ఇబ్బందులు, వారు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై సీఐ వెంకటేశ్వర్లు ఆరా తీశారు. హెచ్ఐవి ఎలా వస్తుంది, అందుకు నివారణోపాయాలు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో సీడీఎస్ మేనేజరు ఎస్ వలి, ఐటీటిసి కౌన్సిలరు ఆంజేయులు ఇండియా లింక్ వర్కర్స్ టీమ్ జిల్లా రీసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

మట్టి కలశం అప్పగింత

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లోని 18 గ్రామ సచివాల యాల పరిధిలో సేకరించిన మట్టిని కలశంలో నింపి ఆ కలశాన్ని గురువారం మున్సిపల్ కమిషనరు నర సింహారెడ్డికి అప్పగించారు. నా మట్టి - నాదేశం , వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా సేకరించిన మట్టిని కలశం లో నిం పారు. ఈ కలశాన్ని ఢిల్లీకి పంపనున్నట్లు అధికారులు వెల్లడిం చారు. కార్యక్రమంలో స్నేహితఅమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, పట్టణ అధ్యక్షుడు మహ్మద్‌రఫి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం వెంకయ్యస్వామి లక్షణం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం గొలగమూడి వెంకయ్యస్వామికి ఆదర్శమని రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు గాలివీటి వివేకానందరెడ్డి అన్నారు. శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకయ్యస్వామి 28వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గం యువనాయకులు గాలివీటి వివేకానందరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముఖ్యంగా వేకువజామున స్వామి వారికి పంచామృతాభిషేకం, హెూమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం భక్తలందరికీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గాలివీటి వివేకానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భక్తులందరికీ అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకయ్యస్వామి చిన్నతనం నుంచి ఆకలిగొన్న వారిపై దయచూపేవారని చిన్నతనంలోనే పేదలను గుర్తించి వారికి అన్నివిధాలుగా మంచిగా ఉండేలా ఆయన సూచించేవారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిళ్ల శ్రీహరి, సాధు శ్రీనివాసులు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల పరిధిలోని కడప చెన్నై జాతీయ రహదారిపై మండపం పల్లి సమీపంలో గురువారం మధ్యాహ్నం గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో జొన్నలగడ్డ ప్రభాకర్ (45) ఘటన స్థల వద్దనే మృతిచెందాడు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఏఎస్ఐ శివకుమార్ స్థలం వద్దకు చేరుకొని ప్రమాదం జరిగిన తిరుమల పరిశీలించారు. మృతుడు స్వస్థలం మైదుకూరు మండలం జీవి సత్రం వద్ద ఉన్న ఉప్పుటూరు గ్రామస్తుడిగా గుర్తించారు. పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని కడప రిమ్స్ కు తరలించారు. ఇతనికి భార్య సుశీల కువైట్ లో ఉండగా ఇద్దరు కుమార్తెలు పెద్ద కూతురు రేణుక చిన్న కూతురు అనిత పెద్ద కుమార్తెను నందలూరు మండలం కోనాపురంలో పెళ్లి చేయగా ఆమెను చూసేందుకు వెళుతూ ప్రమాదం బారిన పడ్డాడు. ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

చంద్రయాన్-3 విజయంపై భారీ ర్యాలీ

విశాలాంధ్ర-వేంపల్లె: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో పంపిన చంద్రయాన్-3 విజయం పట్ల వేంపల్లెలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ మేరకు స్థానిక ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంటు రమణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి 500అడుగుల జాతీయజెండాతో పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు.స్థానిక బస్టాండు వద్ద ఈ ర్యాలీని ఎస్ఐ తిరుపాల్ నాయక్ ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు జయహెూ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ విజయానికి కారకులైన శాస్త్రవేత్తల ను అభినందించారు. బిఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన మొట్టమొదటి దేశంగా అంతరిక్షయాన చరిత్రలో భారత్ రికార్డ సృష్టించిందన్నారు. ఈ దేశమంతటా జరుపకుంటున్న పండుగలో తాము కూడా భాగస్వాములైనందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధవటం సిహెచ్‌సిలో అత్యవసర సేవలు

విశాలాంధ్ర-కడప: సిద్ధవటం మండల కేంద్రమైన సిద్ధవటం కమ్యూనిటీ సెంటర్లో రాత్రి వేళ కూడా వైద్యులు అందుబాటులో ఉండడంతో రోగులు అత్యవసర చికిత్స పొందుతున్నారు. ఇటీవల కాలంలో సిద్ధవటంలో నూతనంగా ముప్పై పడకల ఆసుపత్రి కొత్త భవనాలను నిర్మించి ప్రారంభోత్సవం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, చిన్నపిల్లల వైద్యులు, మహిళా వైద్యురాలు, జనరల్ డాక్టర్లు, పేషెంట్లకు అందుబాటులో ఉంటున్నారు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండడంతో సిద్ధవటం మండల వాసులే కాకుండా అట్లూరు మండల వాసులు కూడా చికిత్స పొందుతూ వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మధు శేఖర్ మాట్లాడుతూ అత్యవసర సేవలు అందించేందుకు వైద్యులు ఎళ్ల వేలలా అందుబాటులో ఉంటారని కావున ఈ సౌకర్యాన్ని సిద్ధవటం మండల ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరుతున్నారు.

టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలికలోని 1వ సచివాలయ పరిధిలో గల టిడ్కో గృహాల లబ్ది దారులకు గురు వారం సచివాలయ కార్యాల యంలో పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. 1, 20 వార్డుల కౌన్సిలర్లు థెరీసమ్మ, మహ్మద్ ఆలీ, వైసీపీ సీనియర్ నాయకులు మోపూరి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొని సదరు లబ్దిదారులకు పట్టాలు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయడంలో భాగంగా ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి చొరవ చూపి టిడ్కో గృహాలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆశయం మేరకు లబ్దిదారులకు అపార్టుమెంట్ల తరహాలో గృహ సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు.

దేశ సేవ మహాభాగ్యం

విశాలాంధ్ర-కడప వైవీయూ : భారతదేశ మాతృగడ్డపై జన్మించిన మనం దేశ సేవలో అవకాశం పొందడం మహా భాగ్యంగా భావించాలని న్యూఢిల్లీ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ ఎ.ఆర్.అభిలాష్ ఉద్బోధించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం మనో విజ్ఞాన శాస్త్ర శాఖ, జాతీ య సేవా పథకం 1 ,4 యూనిట్ల ఆధ్వర్యంలో ' జాతీయ సమైక్యత - భద్రత ' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని క్యాంపస్ లోని సర్ సివి రామన్ విజ్ఞాన భవనంలో గురువారం నిర్వహించారు. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ ఎ.ఆర్.అభిలాష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో, విద్యాసంస్థల్లో బీటెక్ మెకానికల్ ఇంజనీర్ కోర్స్ చదివిన నేను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాసి మొదటిసారిలోనే సైనిక విభాగంలో చేరనన్నారు. 2019లో జమ్ము శ్రీనగర్లో జరిగిన పుల్వామా సంఘటనలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ వైవియు సమన్వయకర్త డాక్టర్ ఎన్.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ రంగంలోకి యువత అడగడాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం కన్వీనర్లు డా వేపరాల లాజర్, డా. ఎన్. సునీత కార్యక్రమ ఉద్దేశం నెరవేరిందని దేశ సైనికుడికి అభినందనలు తెలిపారు. కార్యక్రమం అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ తన ఛాంబర్‌లో కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య ఎస్. రఘునాథరెడ్డితో కలిసి సిఆర్పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ అభిలాషను అభినందించారు. ఈ కార్యక్రమం లో సైకాలజీ శాఖ సహ ఆచార్యులు డా. కె.లలిత ఎన్ఎస్ఎస్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి. సరిత, యూనిట్ల ప్రోగ్రాం ఆఫీసర్ డా. సరిత అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

భారత ప్రతిష్టను చాటిన చంద్రయాన్

విశాలాంధ్ర - వల్లూరు : భారత ప్రతిష్టను చంద్రయన్ 3 చాటిందని యాదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ వంకదారి ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని యాదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యార్థులు అందరూ జాతీయ జెండాలు రెపరెపలాడిస్తూ ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు మాట్లాడుతూ చంద్రియ త్రీ చరిత్ర సృష్టించింది అన్నారు. జాబిల్లిపై ఇప్పటివరకు ఏ దేశం దిగని దక్షిణ ధ్రువం పై విక్రమ్ ల్యాండర్ కాలుమోపి భారతదేశంలో నే చరిత్రలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో ఉత్తమ రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వారాహి ఓ జోకర్ యాత్ర: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చెన్నూరు : వారాహి యాత్ర ఓ జోకర్ యాత్ర అని తను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని, తను గెలువలేని లోకేష్ ఇతరులను ఏం గెలిపిస్తాడంటూ కమలా పురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం చెన్నూరులో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆయన కుమారుడు నరేన్ రామాంజులరెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో చెప్పిన హామీలు నెరవేర్చలేదని పద్నాలుగున్నర సంవత్సరం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు చెప్పుకోదగ్గ పనులు ఒక్కటి కూడా చేయలేదని నాలుగున్నర సంవత్సర కాలంలో అనుభవం లేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వందశాతం హామీలు నెరవేర్చడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జీవన్ భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), టౌన్ కన్వీనర్ ముడిరెడ్డి సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ అల్లి శ్రీరామమూర్తి, యువ నాయకులు నిత్యపూజయ్య, డీసీఎంఎస్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, సొంటం నారాయణరెడ్డి, చంద్రయాదవ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఎర్రసాని మోహన్‌రెడ్డి, అన్వర్ హుసేన్, అబ్దుల్‌రబ్, వారీష్, హరి, సర్పంచ్ కల్యాణ్, ఎస్సీ నాయకులు భాస్కర్, చంద్ర, పుల్లయ్య, కృష్ణ, సాయి పవన్‌కుమార్ రెడ్డి (పండుభాయ్), తాహసీల్దార్ అలీఖాన్, ఏఓ, పంచాయతీరాజ్ డీఈ మురళి, ఆర్‌డబ్లుఎస్ ఏఈ వినోద్‌కుమార్, ఏపీఎం గంగాధర్, మండల శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టుబడిన గంజాయి దగ్ధం

విశాలాంధ్ర-కడప : జిల్లాలో వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ సమీపంలోని కొండ ప్రాంతంలో పోలీసులు గురువారం దగ్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కేసుల్లో పోలీసులకు పట్టుబడిన గంజాయిని ఒక చోటు వేసి తగులబెట్టారు. ఎస్పీ అన్బురాజన్ సమక్షంలో కడప డిఎస్పీ షరీఫ్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల ఎస్సైలు, వివిధ సర్కిల్ ల సీఐలు హాజరయ్యారు.

సీఎంను కలిసిన ఏపీఎన్ఆర్టీఎస్ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉప ముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, వై.యస్. కాంగ్రెస్ పార్టీ గ్లోబల్ కన్వీనర్ మేడపాటి వెంకట్ ఆధ్వర్యములో జన నేత, పేదల పెన్నిధి ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని కలిసిన గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, ఖతార్ కన్వీనర్ దొండపాటి శశికిరణ్, దుబాయి కన్వీనర్ సయ్యద్ అక్రమ్, సౌదీ అరేబియా కన్వీనర్ రెవెల్ అంథోని, కువైట్ ఏపీఎన్ఆర్టీఎస్ రీజినల్ కో ఆర్డీనేటర్స్ నాయని మహేష్ రెడ్డి, యం.వి. నరసారెడ్డి, దుబాయి సీనియర్ మైనారిటీ నాయకులు సయ్యద్ నాసర్ ఆలీ, ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి మెమోంటో అందచేశారు. ఎస్.బి.అంజాద్ బాషా, మేడపాటి వెంకట్, ఇలియాస్ గల్ఫ్ టీం పార్టీ అభ్యున్నతి కొరకు పని చేయడమే కాక ఏపీఎన్ఆర్టీఎస్ ద్వారా చేస్తున్న సామజిక సేవల గురించి వివరించారు. జీవనోపాధి కొరకు దేశం కానీ దేశం వెల్లి పార్టీ కొరకు పని చేస్తున్నందుకు ముఖ్యమంత్రి అభినందిస్తూ గల్ఫ్ లో తెలుగు వారిని కుల,మత లకు అతీతంగా సామాజిక సేవలు చేస్తున్నందుకు అభినందించారు. గల్ఫ్ టీం సభ్యులు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రి ఆశయానుగుణంగా వై నాట్ 175 కు 175 సీట్లు వచ్చేటట్లు గల్ఫ్ టీం ఇండియా వచ్చి పని చేస్తుందని తెలిపారు.

టీడీపీకి అధికారం ఇస్తే అరాచకమే: వైసీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీకి అధికారమిస్తే అరాచకత్వం రాజ్యమేలుతుందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబు, తనయుడు లోకేష్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని దూషించడమే లక్ష్యంగా యాత్రలు చేస్తున్నారన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు భూములను, ఇసుకను దోచుకున్నారని, మైనింగ్ మాఫియా ఏర్పాటు చేసుకుని దోపిడీకి పాల్పడ్డార అన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏవైతే అక్రమాలు చేశారో అవే అక్రమాలు వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్నట్లుగా ఆరోపణలు కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హత ప్రామాణికంగా అందరికీ చేస్తున్నారన్న అన్నారు. చంద్రబాబు ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఒకటికి రెండుసార్లు చూశారని మళ్లీ వారి మాటలు నమ్మి ఓట్లు వేసే దానికి సిద్ధంగా లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌస్, నాసిర్, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత కరెంటు కోతలు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కరెంటు చార్జీలు పెంపుతో ఓ పక్క ప్రజలు సతమతమ వుతున్న మరోపక్క రాత్రి, పగలు తేడా లేకుండా "బ్రేక్ డౌన్"పేరుతో అప్రకటిత కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే.మునయ్య ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఎస్‌కె మైనుద్దీన్‌లు గురువారం బిల్టప్ సబ్ స్టేషన్ లో ఏఈ మురళీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవీంద్ర నగర్, కాగితాలపెంట, చెమ్మమియాపేట, బాలాజీ నగర్ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో కరెంటు కోత మూలంగా వర్షాకాలం అయినా ఉక్కపోతా, మరోపక్క దోమల బెడదతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా పెంచడంపై ఉన్న శ్రద్ధ సరఫరాలో ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే మారుమూల గ్రామాల్లో, మండల కేంద్రాల్లో మరి ఏ విధంగా కరెంటు కోతలు ఉంటాయో అర్థం చేసుకోవచ్చన్నారు. అప్రకటిత కరెంటు కోతల మూలంగా తాగునీటి కూడా ఇబ్బందులకు పడుతున్నారని దీనిపై దృష్టి సారించాలన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - వల్లూరు : ప్రజలకు మెరుగైన సేవలు అందించ డానికి వైద్య సిబ్బంది అం దుబాటులో ఉండా లని డిఎంహెచ్ఓ నాగరాజు సూచించారు.గురువారం మండల కేంద్రంలోని లేబాక వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలించారు. గర్భిణీలకు అందుతున్న సమాచారం సేవల గురించి అడిగి తెలుసుకున్నారు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు అందుతున్న సేవల పోషక విలువల గురించి తెలుసుకున్నారు ఆహారం ఐరన్ మాత్రలు వాటిపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత ఉన్నప్పుడు వ్యాధులు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫణీంద్ర సిహెచ్ఓ వేణుగోపాల్, సూపర్వైజర్ సుధాకర్ ఎంఎల్ హెచ్ పి సునీల్, కుమార్ ,రత్నం, ఏఎన్ఎం మేరీ, ఆశవర్కర్ నాగమ్మ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగానికి సంబందించి అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29వ తేదీలోపు కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో తమ బయోడేటా మరియు సంబందిత అర్హత పత్రాలతో సంప్రదించాలని కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. నియామకం అంశంలో ఎన్ఈటీ, ఎస్ఈటీ పీహెచ్‌డీలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు.

Hearing Date: 5/12/2023

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AND JMFC COURT AT ANEKAL
F.D.P. No. 01/ 2023
(Original Jurisdiction)

BETWEEN
1. Sri. S.Giridhar Rao, S/o.Sri.S Eswar Rao, Aged about 46 years, No.12-339, Gangamma Temple Street, Prodcatur, Kadapa District - 516360.
Now R/at No.12-339, Gangamma Temple Street, Proddatur, Kadapa District - 516360.
2. Sri. S.Ashokkumar, S/o.Sri.Ramachandra Rao, Aged about 43 years, R/at No.12/618, Kota Street, Prodcatur-516360, Kadapa District, Andhra Pradesh State.
Now R/at No.12-339, Gangamma Temple Street, Proddatur, Kadapa District - 516360.
....Petitioners

AND
1. Smt. Sarvade Aruna Kumari Bai, W/o.late. Sri.SarvadeVenkataramana Rao, Aged about 49 years,
2. Smt. Sarvade Chandrika Bai, D/o. late.Sri. SarvadeVenkataramana Rao, Aged about 26 years,
3. Sri. Sarvade Giridhar Rao, S/o. late.Sri. SarvadeVenkataramana Rao, Aged about 24 years,
All are r/at No.3/243-1, Prakash Nagar, Y.M.R.Colony, Procdatur, Kadapa District, Andhra Pradesh-516360.
And also presently residing
R/at No.19-3-1 D3/E21, Postal Colony, Arya Towers, Tirupati (Urban) Tirupati, Chittor, Andhra Pradesh-517501. ...**Respondents**

SUMMONS TO RESPONDENT NO.1, 2 & 3
1. Smt. Sarvade Aruna Kumari Bai, W/o.late. Sri.SarvadeVenkataramana Rao, Aged about 49 years,
2. Smt. Sarvade Chandrika Bai, D/o. late.Sri. SarvadeVenkataramana Rao, Aged about 26 years,
3. Sri. Sarvade Giridhar Rao, S/o. late.Sri. SarvadeVenkataramana Rao, Aged about 24 years,
All are r/at No.3/243-1, Prakash Nagar, Y.M.R.Colony, Procdatur, Kadapa District, Andhra Pradesh-516360.
And also presently residing
R/at No.19-3-1 D3/E21, Postal Colony, Arya Towers, Tirupati (Urban) Tirupati, Chittor, Andhra Pradesh-517501.

Whereas the Petitioners instituted a suit against you in FDP No.1/2023 before the Hon'ble Senior Civil Judge and JMFC Court at Anekal. Wherein you have been arrayed as Respondents No.1,2 and 3. Hence you are hereby summoned to appear before this Hon'ble SENIOR CIVIL JUDGE AND JMFC COURT AT ANEKAL, in FDP No.1/2023 in person or by a pleader duly instructed by you, **on 5/12/23 at 11:00 AM** along with your objections if any. Take notice that in default of your appearance on that day before mentioned, the suit will be heard and determined in your absence.

SCHEDULE PROPERTY
All that piece and parcel of converted residential site bearing **No.12** in K Block of Sivapriya Gardens in Sy No.29/P of **Marsur Village, Kasaba Hobli, Anekal Taluk, Bengaluru Urban District,** a layout approved by the Bengaluru Metropolitan Region Development Authority (BMRDA) vide No.BMRDA/LAO/034/2003-04 dated: 20/12/2003, of Marsur Panchayath VP Khatha No.302, measuring East to West: 60-0 feet and North to South: 40-0 feet and totally measuring 2400 Sq.ft., and bounded on the **East by Site No. 27 & 28 in K Block, West by: Road, North by: Site No.13 in K Block and South by : Site No.11 in K Block.**
Given under my hand And Seal of the court that this **22nd day of August 2023.**

By Order of court
Chief Ministerial Officer
Senior Civil Judge & JMFC Court
Anekal
Advocate for Petitioners
Dileep.N Advocate,
No.114, 9th Cross, 5th Main,
Hanumanthanagar, Bengaluru-560019.

ఆరుసూత్రాలతో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం : తులసిరెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ అతిధి గెస్ట్ హౌస్‌లో మైదుకూరు నియోజికవర్గ సమన్వయకర్త ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మీడియా చైర్మెన్ నర్రెడ్డి తులసీరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి మైదుకూరు సమన్వయకర్త కన్వీనర్ గుండ్లకుంట శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తులసీరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం క్షేత్రస్థాయిలో తీసుకెళ్తామని రాబోయే 2024ఎన్నికల్లో అన్ని నియోజికవర్గాలలో సమన్వయ కమీటీల ద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని, ఆరు సూత్రాలతో పార్టీని ముందుకు తీసుకువెళ్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన మోసపూరిత మాటలు ప్రతి గడపకు తీసుకువెళ్లి వాటిని ఎండగడుతామన్నారు. ప్రతి పేద కుటుంబానికి రూ.6000 అందిస్తామని రైతులకు సబ్సిడీ రుణాల కింద రూ.6లక్షలు, మహిళలకు వంట గ్యాస్ సిలిండర్లను రూ.500కే అందిస్తామన్నారు. బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ లీకేజ్ పనులు రూ.40.8కోట్లతో పనులు చేసిన ప్రయోజనం లేదని మళ్లీ యధావిధిగా లీకేజ్ అవుతున్నాయన్నారు. ఈ మండలంలో 14సచివాలయాల్లో ప్రస్తుతం 2మాత్రమే ఉన్నాయని, 14ఆర్బీకేల్లో ఏ ఒక్క పని మొదలు పూర్తి కాలేదు అన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి గొప్పలు చెప్పుకోవడమే తప్ప చేసింది ఏమి లేదనాన్నరు. కింద ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని, బ్రహ్మంసాగర్‌ను సుందరంగా తీర్చిదిద్ది పుణ్యక్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉక్కు పరిశ్రమ తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, 2024ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటి చేస్తామని అందులో భాగంగానే మైదుకూరు నియోజికవర్గంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉందని, అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ 10సార్లు గెలించిందని, ఒక సారి ఇండిపెండెంట్ , 2సార్లు టీడీపీ, 2సార్లు వైసీపీ గెలిచిందన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు బస్‌షెల్టర్ లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు సుబ్బరాయుడు, అమర్నాథ్‌రెడ్డి, షరీఫ్, ఉత్తన్న, మధుసూధన్, సుబ్బారెడ్డి, శివారెడ్డి, డా.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ విద్యార్థినీకి ఫొటోగ్రఫీలో మెరిట్ అవార్డ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో నాలుగవ సంవత్సరం చదువు తున్న ఫొటోగ్రఫీ డిపార్టమెంట్‌కు చెందిన తేజస్వినీ డాక్టర్ భగవాన్ దాస్ మరియు బండి రాజన్‌బాబు మెమోరియల్ ఫోటోగ్రఫీలో పొట్రైట్ విభాగంలో ఉత్తమ మెరిట్ అవార్డ్ రావడం పట్ల డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ విద్యార్థినిని అభినందించారు. ఇలాగే యూనివర్సిటీ కి ఇంకా మంచి అవార్డులు తీసుకురావాలని కోరారు.

లా మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని లా కళాశాలలో ఎల్.ఎల్.బి (మూడేళ్ల ,ఐదేళ్ల) మొదటి సెమిస్టర్ ఫలితాలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ఈశ్వర్ రెడ్డితో కలిసి విడుదల చేశారు. ఎల్.ఎల్.బి ఐదేళ్ల మొదటి సెమిస్టర్‌లో 57.208 శాతం మంది ఉత్తీర్ణత కాగా, మూడేళ్ల మొదటి సెమిస్టర్‌లో 63.06 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ పరీక్షలు జూలై మాసంలో జరిగాయని అతితక్కువ సమయంలోనే ఫలితాలు విడుదల చేసినందుకు పరీక్షల విభాగాన్ని అభినందించారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ప్రజల సంక్షేమమే సీఎం ధ్యేయం:ఎంపీ మిథున్‌రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట :రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీ మిథున్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆలకేపాటి అమర్నాథ్ రెడ్డి మండల పరిధిలోని మందపల్లి పంచాయతీ లోని వడ్డిపల్లి, అరుంధతివాడ, శేషమాంబపురం పంచాయతీ లోని బాలిరెడ్డి గారి పల్లె, కోపురాజు పల్లె గ్రామాలలో పర్యటించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలకు సంబందించిన పుస్తకాలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మూడు సంవత్సరాల పాలన అనంతరం గడపగడపకు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఎమ్మెల్యే నుంచి వాలంటీర్ వరకు నేరుగా ప్రజల చెంతకే వెళ్ళి ప్రజలను పలకరించడం జరుగుతోందని అన్నారు. ఎవరికైనా ఏ కారణం చేత అయినా సంక్షేమ పథకాలు అందు కుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. బాజిరెడ్డిగారి పల్లి, కోపురాశి పల్లి గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, రహదారులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా తప్పకుండా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ఆకేపాటి మురళి రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

స్మశానవాటికలో కంపచెట్లు తొలగింపు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పూలికుంట గ్రామం బోరెడ్డిగారి పల్లెలోని హిందు స్మశానవాటికలో కంపచెట్లు తొలగింపు కార్యక్రమంను స్థానిక గల్ఫ్ యూత్ చేపట్టారు.గురువారం కొత్తచెరువు సమీపంలోని స్మశానవాటికలో ఏపుగా పెరిగిన కంపచెట్లను ముళ్ళ పొదలను గల్ఫ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో తొలగించారు. ప్రధానంగా హిందువులకు స్మశానవాటిక లేకపోవడంతో కొత్త చేరువు పరిసర ప్రాంతంలోని స్మశానంలో అంత్యక్రియలు చేస్తున్నారు.ఈ ప్రాంతంలో మనుషులు వెళ్ళడానికి వీలు లేకుండా ఉండడంతో కంపలు, ముల్ల పొదలు తొలగించడానికి ముందుకు వచ్చారు.ఇవే కాకుండా గ్రామంలో మరికొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు గల్ఫ్ యూత్ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో గల్ఫ్ యూత్ సభ్యులు ఆంజనేయులు, బాలాజీ,స్థానిక యూత్ రమేష్, నాగేశ్వర,వీరాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

రక్షక తడితో వేరుశనగను రక్షించుకుందాం

విశాలాంధ్ర-గాలివీడు: వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వేరుశనగ పంట ఎండిపోకుండా రక్షకతడితో నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మురలీధర్ పేర్కొన్నారు.గురువారం వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్ లో వర్షాధారిత,బోర్ల కింద సాగుచేసిన వేరుశనగ పంట చివరిదశలో ఉందన్నారు.ఇలాంటి తరుణంలో వర్షాలు ముఖం చాటేయడంతో పంట చేతికందుతుందో లేదో అన్న అభద్రతభావంతో రైతులు కంగారు పడుతున్నారని గ్రామ వ్యవసాయ సహాయకులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.వ్యవసాయ శాఖ సూచనల మేరకు వేరుశనగ పంట ఎండిపోకుండా నివారణ చర్యల్లో భాగంగా 200 లీటర్ల నీటిలో 4 కేజీల యూరియా కలుపుకుని పిచికారీ చెయ్యడం ద్వారా 10 నుండి 15 రోజులు పంట కాపాడుకోవచ్చన్నారు.అంతేగాక అందు బాటులో ఉన్న నీటి ట్యాకంర్లతో రక్షకతడితో పంటను కాపాడుకోవాల్సిందిగా సూచించారు.

గ్రామాలలో పగలే వెన్నెల

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన వీధిదీపాలు పగలే వెన్నెల అనుసంధానంగా వీధిదీపాలు రాత్రి పగుళ్లుగా వెలుగుతూనే ఉన్నాయి. మండలంలో దశాబ్దాల కాలంగా కేంద్ర ప్రభుత్వం ధీన్ దయాల్ పథకం కింద గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేశారు. కానీ వీటికి పగులు పూట ఆఫ్ చేసే పద్ధతి లేక పోవడంతో నిరంతర పయంగా వీధి దీపాలు వెలుగు తూనే ఉన్నాయి. విధి పాలు పగలు పూట వెలగడంతో కరెంటు భారం ప్రజలపై ఉందని గ్రామస్తులు తెలుపుతున్నారు. మండల వ్యాప్తంగా 20 వేలు పైగా దీపాలు గ్రామాల్లో ఏర్పాటు చేశారని తెలిసింది. జగన్నన కాలనీలలో ఏలాంటి వీధీ దీపాలు లేక మబ్బులోని ఉన్నట్లు జగనన్న కాలనీవాసులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని జగనన్న కాలనీలకు వీధి దీపాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నారాయణ మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర-పీలేరు: గర్నిమిట్ట గ్రామ పంచాయతీ ,బలిజిపల్లికి చెందిన వైయస్సార్ సిపి నాయకుడు నారాయణ రోడ్డు ప్రమాదంలోమృతి చెందారు.నారాయణ దహన క్రియలకు హాజరైన పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు చింతల రామచంద్రా రెడ్డి కె.వి. పల్లి మండలం జెడ్పీటీసీ గజ్జల శీనురెడ్డి గజ్జల శ్రతి రెడ్డి పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య,,నాగ, తదితరులు పాల్గొన్ని వారి కుటుంబసభ్యులను కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇరువురికి జైలుశిక్ష

విశాలాంధ్ర-రాయచోటి క్రైమ్ : రాయచోటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో రాయచోటి ఏజేఎఫ్‌సీఎం మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్ఎంటికె శారద ఒక్కొక్కరికి మూడు రోజుల చొప్పున జైలు శిక్షను విధించడం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. 117/2023, కేసులో రాయచోటి టౌన్ జెండమాను వీధికు చెందిన షేక్ అస్లాం అను ముద్దాయికి మెజిస్ట్రేట్ వారు మూడు రోజులు జైలు శిక్షను విధించారు. అలాగే 118/2023 కేసులో రాయచోటి టౌన్ బోస్ నగర్‌కు చెందిన షేక్ జబీవుల్ల అను ముద్దాయికి మెజిస్ట్రేట్ వారు మూడు రోజుల జైలు శిక్షను విధించడం జరిగినది. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాయచోటి డీఎస్పీ రాయచోటి అర్బన్ ఉత్తర్వులతో రాయచోటి పట్టణంలో వివిధ కూడళ్లలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ జరిపి పై కేసులు నమోదు చేసి, రాయచోటి ఏజేఎఫ్‌సీఎం వారి ముందు హాజరు పరచగా పై వారిపై జైలు శిక్షను విధించారు. రాయచోటి పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడిపితే రాయచోటి ట్రాఫిక్ పోలీసు వారు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

జాతీయ రహదారుల భూసేకరణ పనులను త్వరగా పూర్తిచేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని జాతీయ రహదారుల భూసేకరణ అంశంపై ఆర్డీఓలు, తహసిల్దార్లతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లావ్యాప్తంగా నిర్మిస్తున్న నాలుగు లైన్ల జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ వేగవంతం చేయాలన్నారు.ఇప్పటి వరకు ఎంత భూసేకరణ జరిగింది, ఇంకా ఎంత జరగాల్సి ఉంది, పరిహారం చెల్లింపు, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ల జారీ తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఫైల్స్ పెండింగ్ లేకుండా ఆయా అంశాల వారీగా ఆర్డీవోలు, తాసిల్దార్లతో చర్చించి పరిష్కారం కొరకు తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేశారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆర్డీఓలకు సూచించారు. జిల్లాలోని రాజంపేట, నందలూరు, పుల్లంపేట, రైల్వేకోడూరు, ఓబుల వారిపల్లిలలో మండలాల వారీగా ఎన్ని ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయి, ఎంత చెల్లింపులు చేయాల్సి ఉందన్న అంశంలో ఆయా తాసిల్దారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరికి సంబంధించిన చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. భూము లకు సంబంధించి కోర్టులో కేసులు ఉంటే ఆయా సర్వే నెంబర్లకు సంబంధించి డబ్బు కోర్టులో డిపాజిట్ చేయాలని సూచించారు.రైల్వే, అటవీ పోరంబోకు జెడ్ హెచ్ డిసి భూములకు సంబం ధించి ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కగా పాటించాలన్నారు. ఏ అవార్డుకు ఎంత నగదు చెల్లింపు చేశారన్న వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో పురోగతి కనిపించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, అర్డిఓ లు రాయచోటి మదనపల్లి, రాజంపేట రంగస్వామి, మురళి,రామకృష్ణ రెడ్డి, ఎన్ హెచ్ఏఐ అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: జేసీ

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో అర్హులైన లబ్ధిదారులందరూ ప్రభుత్వ పథకాలను సద్వి నియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన వారందరికీ నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాలో 19,003 మంది లబ్ధిదారులకు గాను రూ.6.98 కోట్ల లబ్ది చేకూరడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.

స్టేట్ సెక్రెటరీకి ఘన సన్మానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారతీయ జనతా పార్టీ స్టేట్ సెక్రెటరీ సీనియర్ నాయకులు రెండవ పర్యాయము ఏకగ్రీవంగా ఎన్నికైన నాగోతు రమేష్ నాయుడు మొదటిసారి గురువారం రైల్వేకోడూరు సందర్శించిన సందర్భంగా శ్రీ భుజంగేశ్వర ఆలయంలో కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో రమేష్ నాయుడుకు పూలమాల వేసి ఘనంగా సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జయప్రకాష్ నారాయణ వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, వరికూటి మల్లికార్జున,అయపాటి గౌరీ కుమార్, సుబ్బరాయుడు, గడికోట సోమశేఖర్ చౌదరి తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు..

చంద్రయాన్ విజయంపై విద్యార్థుల భారీ ర్యాలీ

విశాలాంధ్ర-సంబేపల్లె : చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగు పెట్టిన చంద్రయాన్ 3 విజయంపై సంబేపల్లి మండల కేంద్రంలో గురువారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం నుండి ప్రారంభమై కడప చిత్తూరు జాతీయ రహదారి గుండా కొనసాగింది. "జయహో భారత్", "మేరా భారత్ మహాన్" అంటూ ప్లకార్డులు, జాతీయ పతాకాలను, వివిధ శాస్త్రవేత్తల చిత్రాలను చేతబట్టి విద్యార్థులు నినాదాలు చేశారు. బస్టాండ్ కూడలిలో మానవహారంగా నిలబడి చంద్రునిపై భారత ఖ్యాతిని నిలిపిన ఇస్రో శాస్త్రవేత్తలకు విజాయాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు ప్రతాపరెడ్డి ఏర్పాటుచేసిన బ్యాండ్ మేళాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన చంద్రయాన్ 3 నమూనా పలువురిని ఆకర్షించాయి. స్థానిక టైలర్ పాటూరి సురేంద్ర విద్యార్థులందరికీ మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంచల రామచంద్ర , ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, ఎంపీటీసీ భద్రయ్య, పంచాయతీ సెక్రెటరీ రవినాథ్, ఎస్సై మహమ్మద్ షరీఫ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుండి పీలేరు- చెన్నై సర్వీసులు

విశాలాంధ్ర-పీలేరు: నేటి నుండి పీలేరు చెన్నై సర్వీసులు పున ప్రారంభించడమైనదని పీలేరు అర్ టీ సి డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు పీలేరు నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరి తిరుపతి మీదుగా చెన్నైకి 11గంటలకు చేరుతుందని తరువాత 12.45 గంటలకు చెన్నై నుండి బయలుదేరి తిరుమలకు సాయంత్రం ఐదు గంటలకు చేరుతుందని తెలిపారు..తర్వాత 05.15 గంటలకు తిరుమల నుండి బయలుదేరి పీలేరుకు రాత్రి 8 గంటలకు చేరుతుందని అన్నారు. పీలేరు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కొనవలసినదిగా డిపో మేనేజర్ తెలిపారు.

చంద్రయాన్ 3 విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-పీలేరు: నా భారతదేశం మనకు గర్వకారణం చంద్రయాన్ 3 విజయోత్సవ సంబరాలో వి ఎస్ ఎన్ సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత్రి మాధవి పేర్కొన్నారు.పాఠశాల నందు చంద్రయాన్ 3 విజయో త్సవ సంబరాలు అత్యంతఘనంగా నిర్వహించ బడ్డాయి. వి.యస్ఎన్ పాఠశాల అధినేత్రి వి మాధవి కేక్ కట్ చేసి ఈ విజయోత్సవాన్ని విద్యార్థులతో పంచుకున్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రము నందు భారత దేశము అగ్రస్థానం లో నిలవడం భారతీ యులందరికి గర్వకారణమన్నారు. దక్షిణ ధ్రువంలో చంద్రయాన్- 3 విజయవంతంగా, సురక్షితంగా ల్యాండ్ అవ్వడం ప్రపంచ చరిత్రలోనే విజయవంతమైన ఘట్టమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన వి.యస్.ఎన్. సిద్ధార్థ ఒలంపియాడ్ ప్రోగ్రామ్ నందు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు తమ సృజనాత్మకశక్తిని పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్. సురేష్, అకడమిక్ ఇన్ చార్జ్ బాబు రెడ్డి. సైన్స్ ఉపాధ్యాయులు. గణపతి, శివ, జనార్ధన్ రెడ్డి, రేఖలు పాల్గొని చంద్రయాన్-3 విశిష్టతను గూర్చి వివరించి. రజనీ, భారత జాతీయ పతాకానికి వందనాలు చేశారు.

చంద్రయాన్-3 సక్సెస్‌తో తారాస్థాయికి దేశ ఖ్యాతి

విశాలాంధ్ర-సుండుపల్లె : చంద్రయాన్-3 సక్సెస్ కావడంలో పాలుపంచుకున్న శాస్త్రవేత్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నట్లు చంద్రయాన్- 3 విజయవంతం కావడం అభినందనీయం హర్షణీయం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ యర్రపు రెడ్డి ఆనంద రెడ్డి గురువారం ఉదయం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచం గర్వించేలా భారతదేశం మరో అరుదైన ఘట్టాన్ని చేరుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే ఒక అగ్రగామి దేశంగా నిలబడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రయాన్-3 సక్సెస్ కావడంలో శాస్త్రవేత్తల కృషి వర్ణించలేనిదని అన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర -రామసముద్రం: రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నమయ్య జిల్లా ఏడిఏ శ్రీకాంత్, మండల వ్యవసాయాధికారి మోహన్ తెలిపారు. గురువారం మండలంలోని మాలేనత్తం రైతు భరోసా కేంద్రంలో రాగి,వేరుశనగ, వరిలో యాజమాన్య పద్ధతులపై శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చిరుధాన్యాలను తక్కువ నీటితో, తక్కువ చీడపీడల సమస్యతో, తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో సాగుచేసుకోవచ్చన్నారు. ప్రతి రైతు కొద్ది విస్తీర్ణంలోనైనా రాగి పంటను సాగు చేసుకోవాలని సూచించారు చిరుధాన్యాలు పోషక భాండాగారాలని, కనీసం ఒక పూటైనా ఆహారంగా తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అని తెలిపారు. వరిలో కూడా ప్రస్తుతం ఉన్న వేడి వాతావరణం వల్ల ఆకునల్లి ఉధృతిని రైతు పొలాలలో గమనించడం జరిగింది. వరిఆకు వెనక భాగంలో చాలా సూక్ష్మమైన తెల్లనల్లి ఆశించడం వలన ఆకుపైన చిన్నచిన్న గుండ్రని తెల్లని మచ్చలు ఏర్పడడం జరుగుతుంది. దీని నివారణకు ప్రొఫెనోఫాస్ అనే మందును లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్ల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. వరిలో సిఫారసు చేసిన మోతాదులోనే నత్రజని ఎరువువాడాలి. అలాగే పొటాష్ ఎరువుల తప్పకుండా వాడాలని సూచించడం జరిగింది.కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది రేవతి పాల్గొన్నారు.

మనిషికి పునర్జన్మ నిచ్చేది రక్తదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పది,మనిషికి పునర్జన్మ ప్రసాదించేది రక్తమే అని శ్రీసాయిడిగ్రీ అండ్ పిజి కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య పేర్కొన్నారు.గురువారం కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అన్నదానం ఒక పూట తృప్తినిస్తే రక్తదానం జీవితాంతం తృప్తినిస్తుందన్నారు.రోడ్డు ప్రమాదాలలో తీవ్రగాయాలకు గురయి విషమ పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం ద్వారా పునర్జన్మ ప్రసాదించ దించవచ్చున్నారు. రక్తదానం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆపోలో డయాగ్నొస్టిక్ వారి ద్వారా ప్రతి విద్యార్థికి బ్లడ్ గ్రూప్స్ తెలియాలనే ప్రధాన ఉద్దేశ్యంతో బ్లడ్ పరిక్షలు చేపట్టడం జరిగిందన్నారు. బ్లడ్ పరిక్షల ద్వారా బ్లడ్ గ్రూప్స్ తెలిసిపోయిందన్నారు.అత్యవసర పరిస్థితులలో ఎవరికి ఎ గ్రూప్ బ్లడ్ సెట్ అవుతుందో వారికి బ్లడ్ ఇవ్వడానికి అధ్యాపకులు విద్యార్థులు ముందు ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో డయాగ్నొస్టిక్ కోడూరు బ్రాంచి మేనేజర్ రాజ్ కుమార్,ల్యాబ్ టెక్నీషియన్ రామ్ గణేష్, కళాశాల డైరెక్టర్ పి.శ్రీనివాసులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయడమే వైసిపి ప్రధాన ఉద్దేశం

విశాలాంధ్ర-మదనపల్లి: రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా చేయడమే వైసీపీ కుట్రలో భాగమని సీఎం చంద్రబాబు పర్యటన చోటు చేసుకున్న సంఘ టనలు వైసీపీ రౌడీ విజయమ దీనికి నిదర్శ నమని గురువారం మదనపల్లి ఏ డి జె కోర్ట్ లో హైకోర్టు న్యాయవాదులు కోటేశ్వర హరి ప్రసాద్ కోర్టు దృష్టికి తెచ్చారు చంద్రబాబు ముందస్తు బయలు పిటిషన్ పై వైసిపి టిడిపి తరఫున న్యాయవాదులు తమ వాదనలను ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగించారు. అనంతరం టిడిపి తరఫున వాదిం చిన న్యాయమూర్తులు మీడియా మిత్రులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయుటకు వైసిపి చేస్తున్న అరాచకాలకు పోలీసులు సహకరించడం దౌర్భాగ్యం అన్నారు. ఇప్పటికే అంగళ్లు లో మూడు కేసులు పుంగనూరు ఏడు కేసులు నమోదు చేసి 92 మందిని అరెస్ట్ చేశారన్నారు. ఇలాంటి దుస్థితి రాష్ట్రంలో నెలకొనడం చాలా బాధాకరమన్నారు. ప్రజలు మేధావులు ఆలోచించి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని కోరారు. ఈ విషయాలను కోర్టు దృష్టికి తీసుకువెళ్లామని కోర్టు వాదాలను సంవినయంగా విన్నదని సోమవారానికి కేసు వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు లక్ష్మీకాంత్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గోపనపల్లె,నూలివీడు గ్రామాల పరిధిలో ఖాళీగా వున్న అంగన్వాడీ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా లక్కిరెడ్డిపల్లి సీడీపీఓ,ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గోపనపల్లె అంగన్వాడీ వర్కర్ పోస్ట్ బీసీ-ఏ,నూలివీడు అంగన్వాడీ సహాయకురాలి పోస్ట్ బీసీ-ఈ కేటగిరి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు చేసుకొనే వారు 21 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగివుండి, స్థానిక వివాహిత మహిళ అయ్యి ఉండాలన్నారు.అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు 10 వ తరగతి,సహాయకురాలి పోస్టుకు 7 వ తరగతి విద్యార్హతలు కలిగి ఉండాలన్నారు.

సేవకు ప్రతిరూపమే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ: ఎస్ఐ

విశాలాంధ్ర - రాజంపేట: నిస్వార్థ సేవకు ప్రతిరూపమే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని పట్టణ ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శాంతి ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజ శ్రేయస్సు కోసం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయ మన్నారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతాల కతీతంగా ఏర్పడిన సంస్థ అని సాటి మానవునికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఏర్పడిన సంస్థ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప పట్టణ అధ్యక్షుడు రమణా రెడ్డి, జిల్లా ఈసి మెంబర్ కె. దేవానంద్, కే.రాముడు, టి.రమణా రెడ్డి, యస్.అబ్దుల్లా, కె. సురేష్, వై. నంద కిషోర్, యన్. శివరాజ్, బి. రామచంద్ర నాయుడు, బి. శ్రీనివాసులు నాయుడు, వేణు గోపాల్ నాయుడు, చంగయ్య, రామయ్య, ఫ్యూచర్ మైండ్స్ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కాలేజి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పీలేరు:- 26న పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ అభ్యర్థులకు పీలేరు మాజీ శాసనసభ్యులు జీవి శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మెగా జాబ్ మేళా జరుగుతుందని ఈ జాబ్ మేళాలో 26 కంపెనీలు పాల్గొంటారని దాదాపు 3 వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా మాట్లాడుతూ జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులకు భోజన వసతి కూడా కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషిచేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని హబీబ్ భాషా తెలిపారు.

త్రివర్ణ పతాకాలతో పురవీధులలో విద్యార్థుల భారీ ర్యాలి

విశాలాంధ్ర-రాయచోటి: చంద్రయాన్ 3 విజయంతో ప్రపంచ దేశాలలో భారత దేశం గొప్ప కీర్తిని సాధించడం జరిగిందని ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ,మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి అన్నారు .చంద్రయాన్ 3 విజయవంతం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు,మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు ,పుర ప్రజలతో కలిసి ఆ కలశాల విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో ర్యాలి నిర్వహించారు .ఈ ర్యాలి వారి కళాశాల నుండి బస్టాండ్ మీదగా నేతాజి కూడలి వరకు కొనసాగింది .అక్కడ మానవ హారంగా నిలబడి చంద్రుని పై భారత ఖ్యాతిని నిలిపిన ఇస్రో శాస్త్రవేత్తలకు విజాయాభినందనలు తెలియజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మన ఇస్రో శాస్త్రవేత్తలు సంవత్సరాల తరబడి కస్టపడి చంద్రయాన్ 2 విజయవంతం కాక పోయినప్పటికీ ఎక్కడ కుడా నిరుత్సాహం పడకుండా మల్లి చంద్రయాన్ 3 విజయవంతం కావడం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు .ఈ రోజు శాస్త్రవేత్తలు యొక్క కృషి ఫలితమే మన యొక్క శక్తి సామర్థ్యాలను ప్రపంచ దేశాలకు తెలియజేశార న్నారు .ఈ కార్యక్రమంలో మానవత సంస్థ అధ్యక్షులు చింతం వెంకట్రామి రెడ్డి ,గౌరవసలహాదారుడు వెంకటరమణ,జిల్లా కమిటి సబ్యులు బ్రహ్మానందం రెడ్డి ,కో చైర్మన్ షకీల్ ,దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధికారప్రతి నిధి పెదబల్లి నాగభూషణం ,బాజాపా నాయకులూ రాజశేఖర్ రెడ్డి ,వెంకటరామ రాజు ,రమేష్ రెడ్డి ,రవి కళాశాల యాజమాన్యం చంద్ర ఓబుల్ రెడ్డి ,మధు ,అంజి ,ఫక్రుద్దీన్ తదితరులు హాజరయ్యారు.

దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గాలివీడు మండలంలోని గోపనపల్లి గ్రామంలో అంగన్వాడీ వర్కర్ అలాగే నూలివీడు గ్రామంలో ఆయా పోస్టు , రామాపురం మండలం కుమ్మరిపల్లి లో ఆయా ల పోస్టు ఖాళీగా ఉన్నాయని , వీటికి దరఖాస్తులు చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. అంగన్వాడి వర్కర్ ఆయా పోస్టులకు స్థానికులై ఉండవలెను. అంగన్వాడి వర్కర్ 10వ తరగతి పాస్ అయి , ఆయా ఏడవ తరగతి పాస్ అయి ఉండవలెను. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 31 తేదీలోపు లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని వారు తెలిపారు.

చంద్రయాన్-3 విజయంతో మిన్నంటిన సంబరాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: చంద్రయాన్-3 విజయవంతం కావడంతో గురువారం కోడూరు లో సంబ రాలు మిన్నంటాయి. చిట్వేల్ రోడ్డులోని గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ, టోల్ గేట్ వద్ద మానవహారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనా రంగంలో ఇస్రో చరిత్ర సృష్టించిందన్నారు. భారతదేశ ఖ్యాతి పెంచిందన్నారు. అధ్యాప కులు మందపాటి కృష్ణయ్య మాట్లాడుతూ సహస్రాబ్దాలుగా విశ్వ మానవాళికి కనువిందు చేస్తున్న చందమామ పై పరిశోధనల కోసం మన శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్ -3 అఖండ విజయం సాధిం చిందన్నారు.ఒక చరిత్ర పాఠాన్ని మనసులో ఉంచుకోవాలన్నా రు. ఈ విజయం వెనుక వందలాది మంది శాస్త్రవేత్తల, నాలుగేళ్ల నిరంతరం కృషి,దృఢ సంకల్పమూ పెనవేసుకున్నాయన్నారు. ఇస్రో బృందానికి అభినందనలు తెలియజేశారు. అద్యాపక బృందం రామకృష్ణ యాదవ్, భారతి, సుజాత, సుధాకర్, విజయభాస్కర్, విజయవర్మ తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ముందు ముందు మరెన్నో విజయాలను మన భారతదేశం సొంతం చేసుకోవాలని ప్రపంచ దేశాలకు దీటుగా మనదేశం ముందుండి ఎన్నో విజయాలు సాధించాలన్నారు.

మంచినీటి డ్రమ్ములపై మూతలు పెట్టాలి- దోమల వృద్ధి నివారించాలి

విశాలాంధ్ర -రాయచోటి క్రైమ్ : మంచి నీటి డ్రమ్ములు, పాత్రలపై మూతలు పెట్టాలని, దోమలు వృద్ధి నివారించాలని, జగనన్న కాలనీలో డెంగ్యూ, చికున్ గున్నియా, మలేరియా జ్వారాలు ప్రబలకుండా జాగ్రత్త పడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ప్రత్యేకంగా పంపిన మెడికల్ టీం సభ్యులు ఎ.శివరామ క్రిష్ణ, యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డిలు ప్రజలకు అవగాహన కల్పించారు. రాయచోటి నియోజకవర్గం సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారి పల్లె వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ పరిధిలోని జగనన్న కాలనీలో గురువారం మెడికల్ టీం సభ్యులు ఇంటింటా దోమల లార్వా సర్వే చేయడం, దోమల లార్వా దశలోనే నాశనం చేయడంపైన అవగాహన కల్పించారు. జగనన్న కాలనీలో నూతన గృహాలు నిర్మాణ దశలో ఉన్నందున, నీటి కొరత ఉన్నందున మూతలు లేని డ్రమ్ములందు ఎక్కువ రోజులు నీటి నిల్వ ఉన్న కారణంగా దోమలు వృద్ధి చెందుతున్న విషయం బృందం గుర్తించి ప్రజలు దోమలు పుట్టకుండా, కుట్టకుండా చేద్దామని,కిటక జనిత వ్యాధులు రాకుండా ఉండాలంటే నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వినియోగించని డ్రమ్ములు బోర్లించి పెట్టాలని, దోమ తెరలు విధిగా వినియోగించాలని చెప్పారు.జ్వరాలు వస్తే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి వెంటనే తెలియజేసి సకాలంలో వైద్య సేవలు పొందాలని తెలిపారు.జ్వర బాధితులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు గాని, సంబేపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గాని, నారాయణరెడ్డి వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ నందు గాని మెరుగైన ఉచిత వైద్య సేవలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దోమల లార్వా దశలోనే గుర్తించి ప్రజలు నాశనం చేయడంపైన శ్రద్ధ వహించాలని, అలాగే ప్రభుత్వం వైపు నుంచి దోమలు నాశనం చేయడం కోసం పాగింగ్ చేయడం వైద్య ఆరోగ్యశాఖ చేస్తుందని తెలియజేశారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో చంద్రయాన్ -3 దిగ్విజయ ర్యాలీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం నాడు భారత అంతరిక్ష కేంద్రం ప్రయోగించిన చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భంగా రాయచోటి పట్టణంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు భారత అంతరిక్ష కేంద్ర శాస్త్రవేత్తలను అభినందిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రయాన్ 3 విజయం సాధించడంతో భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలో అగ్రస్థానానికి చేరిందని ,చందమామ దక్షిణ ధ్రువం పై ప్రథమంగా రోవర్ను పంపిన ఘనత భారతదేశానికి దక్కిందని అభిప్రాయపడ్డారు. చంద్రయాన్ 3 ప్రయోగంలో పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానాన్ని ఉపయోగించి తద్వారా భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో అగ్రస్థానానికి చేరుకున్నదని వివరించారు. ఈ చంద్రయాన్ 3 విజయాన్ని ప్రతి భారతీయుడు ఆస్వాదించి భారత శాస్త్రవేత్తలకు , మద్దతుగా బాసటగా నిలిచి వారి కృషిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

30న విజయవాడలో మహాధర్నా విజయవంతం చేయండి

ఎన్.టి.ఏ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి గంగాధర్ పిలుపు

విశాలాంధ్ర-పీలేరు:-ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన ఛలో విజయవాడ, ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి గంగాధర్ గురువారం స్థానిక మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమోషన్లలో రిజర్వేషన్ను ఎత్తివేసే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టడంతో ఉద్యోగులు పోరుబాట పట్టామన్నారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు ప్రభుత్వం ముగింపు పలుకుతోందని దీని వెనక పెద్ద కుట్ర ఉందని ఆగ్రహం వ్యక్తంచేసారు.2001లో చేసిన 85వ రాజ్యాంగ సవరణతో ముగిసిన క్యాచ్ ఆఫ్ రూల్ థియరీ/ ఇనీషియల్ కేడర్ సీనియారిటీని మళ్లీ తెరపైకి తెచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన పదోన్నతుల్ని రివర్స్ చేస్తూ, కొత్త పదోన్నతులు ఇవ్వకుండా అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.ఏ నిబంధనల ప్రకారం పదోన్నతుల్లో రిజర్వేషన్లు తొలగిస్తున్నారో చెప్పాలని డిమాండు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో ఇనీషియల్ కేడర్ సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలైతే, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పాత స్థానాలకు రివర్షన్లు ఖాయమని, ఇది వారిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోపించారు. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన ఛలో విజయవాడ, ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ, అధికారులందరూ మహాధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చంద్రబాబు యుద్ధభేరితో అధికారంలోకి రాలేరు

హైకోర్టు జనరల్ అడ్వకేట్ సుధాకర్ రెడ్డి

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చంద్రబాబు

విశాలాంధ్ర -మదనపల్లి: చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ మదనపల్లి ఏ డి జె కోర్టులో గురువారం ఇరువర్గాల వాదన తర్వాత డిఎస్పీ కార్యాలయంలో హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుధాకర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యాత్రలో భాగంగా తంబాలపల్లి నియోజకవర్గ పిచ్చివాళ్లపల్లి నీటి ప్రాజెక్టు సందర్శించిన భాగంలో అక్కడి ప్రాజెక్టు 90% ఇప్పటికే ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయని అక్కడున్న రైతులకు మంచి జరుగుతుంటే ఇలాంటి సమయంలో ప్రాజెక్టు పరిశీలన ఏంటి అంటూ రైతులు అంగళ్లు సమీపంలో నల్ల బ్యాడ్జెస్ ధరించి నిరసన తెలిపారని వారిని చూసిన చంద్రబాబు మండిపడి అక్కడ ఉన్న టిడిపి కార్యకర్తలను ఉద్దేశించి వేసేయండి ఈ నా కొడుకులని చంపేయండి అంటూ కార్యకర్తలకు రెచ్చగొట్టడంతో నిరసన తెలుపుతున్న వైసిపి కార్యకర్తలపై ఒక్క సారిగా టిడిపి సమూహం విరోచక పడడం అక్కడ నుంచి ఆవేశంతో ఐదు వేల మంది టీడీపీ కార్యకర్తల సమూహంతో పుంగనూరు చేరుకున్నారు వారి షెడ్యూల్ ప్రకారం ఊరిలోకి ప్రవేశం లేకపోవడంతో ఆ విషయాన్ని పోలీసులు అక్కడ నాయకుల దృష్టికి తెచ్చారు పోలీసులు ముందు జాగ్రత్తగా తో నిర్మించిన భారీకేట్లను సైతం తొలగించి పోలీసులపై బ్లడ్ బాత్ సృష్టించారు అంతేకాకుండా మహిళా పోలీస్ అని కూడా చూడకుండా వీరి కార్యకర్తలు పోలీసుల అధికారులపై అనేక రకాల ఆయుధాలతో మరణ హోమం సృష్టించారన్నారు ప్రజాస్వామ్యంలో పోలీసు న్యాయవ్యవస్థ ఈ రెండు లేకపోతే సామాన్యునికి న్యాయం ఎక్కడ అని ప్రశ్నించారు పోలీస్ వ్యవస్థ పై దౌర్జన్యం చేయడం అమానుషమని గౌరవ హైకోర్టు మరియు మదనపల్లి రెండవ అదనపు అడిషనల్ కోర్టు దృష్టికి తీసుకువెళ్లామన్నారు సమాజంలో సామాన్యునికి మానవుని గురించి కోర్టుకు వివరించామన్నారు ఇలాంటి వారికి కోర్టు బెయిల్ మంజూరు చేస్తే సమాజంలో మరింత మంది ఇలాంటి పాత్ర పోషిస్తారని వీరికి ముందస్తుబేలు మంజూరు చేయకూడదని కోర్టు వారికి సంవినయంగా విన్నవించానని తెలిపారు ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో రాజు కావాలని యుద్ధ వాతావరణం సృష్టించి ఏ రాజు కాలేదని గత చరిత్ర దీనికి నిదర్శనమని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎస్పి కేశవ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యు సిబలు తదితరులు పాల్గొన్నారు

ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల

క్రమబద్ధీకరణ పథకంపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు:-ప్రధానమంత్రి ప్రధానమంత్రి ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం పై స్థానిక భారతి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి మాట్లాడుతూ మహిళలకు, నిరుద్యోగ యువతీ యువకులు ఆర్థికంగా స్థిరపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో వారికి ఉన్న పరిజ్ఞానాన్ని ఆధునిక పరిజ్ఞానాన్ని జోడించి వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సంకల్పించిందని తెలియజేశారు.18 సంవత్సరాలు నిండిన మహిళలు, పురుషులు ఎవరైనా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తమ పరిశ్రమ యొక్క అభివృద్ధికి లేదా నూతన పరిశ్రమ స్థాపనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజంలో ఫుడ్ ప్రాసెసింగ్ కి ఉన్న డిమాండ్ ఎక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. వ్యాపార అభివృద్ధికి కావలసిన పరికరాల కొనుగోలుకు అయ్యే ఖర్చులో 10% మాత్రమే లబ్ధిదారులు పెట్టుబడిగా ప్రభుత్వం 35 శాతాన్ని సబ్సిడీగా 55 శాతాన్ని బ్యాంకు నుండి రుణం పొందవచ్చు అని తెలియజేశారు పరిశ్రమల ఏర్పాటుకు 10 లక్షలు లేదా పాసింగ్ రంగానికి సంబంధించి మూలధనంలో 35% రైతు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.బియ్యం పిండి, రైస్ బ్రాన్ ఆయిల్, న్యూడిల్స్ ,బియ్యం పిండి ప్యాకెట్స్ ,అప్పడాలు తయారీ, మామిడి జ్యూస్ తయారీ ,వేరుశెనగ పప్పు తయారీలో చాక్లెట్, అటుకులు తదితర ఆహార ఉత్పత్తులు తయారు చేసుకునేందుకు తగిన మూలధనాన్ని లోన్ రూపంలో సబ్సిడీ రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేసి తెలియజేయవలసిందిగా %లావీకీవీజు% స్కీమ్ యొక్క ఉద్దేశము. దానికి సంబంధించిన అర్హతలు, కావలసిన డాక్యుమెంట్స్ ఏ విధంగా అప్లై చేయాలో వీటి గూర్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మహిళలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇది మంచి అవకాశం అని కావున అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి, కళాశాల ప్రిన్సిపల్ రవి శేఖర్ రెడ్డి , అధ్యాపకులు, తమ ఇంటర్న్ షిప్ లో భాగంగా వచ్చిన సిఎస్ఆర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది:టిడిపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యక, రాక్షస పాలన కొనసాగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామి, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు పార్థసారథి లు గురువారం పుంగనూరు, అంగళ్ళ అల్లర్ల కేసులో కడప సెంట్రల్ జైల్లో ఉన్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను పరామర్శించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జైలు వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మండిపడ్డారు. వినాశ కాలం విపరీత బుద్ధి అన్నట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం ఈ ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనం అన్నారు. జగన్ తండ్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా ఇటువంటి కేసుల సంఘటనలు జరగలేద న్నారు. అంగళ్ళ అల్లర్ల కేసులో చిత్తూరు, కడప, మదనపల్లె జైలలో 400 మంది ఉన్నారన్నారు. ప్రతిపక్షంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు భద్రత కల్పిం చాలని వారు గుర్తు చేశారు. ఇప్పు డున్న ప్రతిపక్షనేతగా చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పర్యటన నిర్వహిస్తే, వైకాపా మంత్రి పెద్దింటి రామచంద్రారెడ్డి తమ్ముడు ప్రోబలంతో వైకాపా మూకలు టిడిపి కార్యకర్తలపై దాడులు చేయడంతో పాటు చంద్రబాబు, టిడిపి నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు. కేవలం పోలీసుల ద్వారా భయభ్రాంతులను చేసి తిరిగి జగన్ గెలవాలన్నదే ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యానికి ఈ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని తీవ్రస్థాయిలో ఈ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. అక్రమ కేసులు బనాయించిన పోలీసులపై అధికారం రాగానే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. జైల్లో ఉన్న వారిని రెండు ,మూడు రోజుల్లో బయటికి తెస్తామని, కేసులకు భయపడే ప్రసక్తే లేదని వారు తేల్చి చెప్పారు. అరాచక పాలన కొనసాగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు పొలిమేర దాటిస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్, రెడ్డెం వెంకట సుబ్బారెడ్డి, రామాంజి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అగ్రహంలో జగన్ రెడ్డి కొట్టుకుపోతారు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వచ్చే ఎన్నికల్లో జగన్ కొట్టుకుపోవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. గురువారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువ గళం పాదయాత్రతోముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వారి మంత్రులకు ఎమ్మెల్యేలకు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని స్వచ్ఛందంగా తండోపతండాలుగా జనం వస్తుంటే వారిలో వణుకు పుడుతుందని చెప్పారు. టిడిపి హయాంలో ట్రాక్టర్ ఇసుక 1500 రూపాయలని జగన్ హయాంలో ట్రాక్టర్ ఇసుక 6000 రూపాయలు పెంచి అమ్ముతున్నారని ఈ విధంగా పేద ప్రజలు కడుపు కొట్టి సంపాదించి వైసిపి నాయకులు తమ ఖజానా నింపుకుంటున్నారని తీవ్రంగా తీయబడ్డారు జగన్మోహన్ రెడ్డికి సంవత్సరానికి 15 వేల కోట్ల రూపాయలు ఇసుక ద్వారా వారి ఖజానా నింపుకుంటున్నారని ఈరోజు భవన కార్మికులు రోడ్డున పడ్డారని వారి బతుకులు చాలా దీనావస్థలో ఉన్నాయని భవనానికి సంబంధించిన ప్రతి సంస్థ కూడా ఈరోజు రోడ్డుపైన పడిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పేదవారు ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు ఇసుక ఈరోజు బంగారం అంతా మాయనే అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒకపక్క పన్నుల మోట ఇంటి పన్నులు చూస్తే విపరీతంగా పెంచారని చెత్త పన్ను వేస్తున్న మొదటి రాష్ట్రం మొదటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారే అని అన్నారు మరొకపక్క నిత్యవసర సరుకులు ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలు చూస్తే పేద ప్రజలు తాను సంపాదించిన సొమ్మును మొత్తం విద్యుత్ చార్జీలకే కట్టి బుడ్డిలలో జీవనం సాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేవలం బటన్ నొక్కుతూ మాయమాటలు చెబుతూ ప్రజలతో దోబూచులాట లాడుతున్నారని చెప్పారు ఒకపక్క మహిళలకు అన్ని రకాలుగా మోసం చేశారని చెప్పారు మహిళలకు 40 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని చెప్పి అలాగే అమ్మ ఒడి ఇంటిలో అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేయడం జరిగిందన్నారు ఈ ప్రభుత్వానికి మహిళల ఉసురు తప్పకుండా తగులుతుందని చెప్పారు. మహిళలు కన్నీళ్లు పెడితే రాష్ట్రానికి మంచిది కాదు అని చెప్పారు అధికారులు ఎవరైతే వైసిపి నాయకుల మాటలకు వంగి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు వారిని వదిలిపెట్టమని చెప్పారు అధికారులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని కూడా తెలియజేశారు. నారా లోకేష్ బాబు ప్రభుత్వం చేస్తున్న అవినీతి గురించి మాట్లాడితే 41 నోటీసులు ఇవ్వడం ఇది ఎంతవరకు సమంజసమని తీవ్రంగా దుయ్యబట్టారు వారు చేస్తున్న తప్పులు బయట పెట్టకూడదని ఆలోచనతో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రజలు చాలా వివేకవంతులని రాష్ట్ర ప్రజలకు చాలా కాలం జగన్మోహన్ రెడ్డి మోసం చేయలేరని ఈరోజు ప్రజలు పడుతున్న బాధలు ప్రతి ఒక్కరికి తెలుసని వైసీపీ పార్టీని తప్పకుండా కాలగర్భంలో కలుపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, ప్రచార కార్యదర్శి మహ బూబ్ అలీ ఖాన్, మాజీ కౌన్సిలర్ మహబూబ్బాషా, మైనార్టీ సెల్ కార్యదర్శి మల్బూర్, బీసీ సెల్ కార్యదర్శి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల భూసేకరణ పనులను త్వరగా పూర్తిచేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని జాతీయ రహదారుల భూసేకరణ అంశంపై ఆర్డీఓలు, తహసిల్దార్లతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లావ్యాప్తంగా నిర్మిస్తున్న నాలుగు లైన్ల జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ వేగవంతం చేయాలన్నారు.ఇప్పటి వరకు ఎంత భూసేకరణ జరిగింది, ఇంకా ఎంత జరగాల్సి ఉంది, పరిహారం చెల్లింపు, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ల జారీ తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఫైల్స్ పెండింగ్ లేకుండా ఆయా అంశాల వారీగా ఆర్డీవోలు, తాసిల్దార్లతో చర్చించి పరిష్కారం కొరకు తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేశారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆర్డీఓలకు సూచించారు. జిల్లాలోని రాజంపేట, నందలూరు, పుల్లంపేట, రైల్వేకోడూరు, ఓబులవారిపల్లిలలో మండలాల వారీగా ఎన్ని ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయి, ఎంత చెల్లింపులు చేయాల్సి ఉందన్న అంశంలో ఆయా తాసిల్దారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరికి సంబంధించిన చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. భూములకు సంబంధించి కోర్టులో కేసులు ఉంటే ఆయా సర్వే నెంబర్లకు సంబంధించి డబ్బు కోర్టులో డిపాజిట్ చేయాలని సూచించారు.రైల్వే, అటవీ పోరంబోకు జెడ్ హెచ్ డిసి భూములకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కగా పాటించాలన్నారు. ఏ అవార్డుకు ఎంత నగదు చెల్లింపు చేశారన్న వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో పురోగతి కనిపించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓ లు రాయచోటి మదనపల్లి,రాజంపేట రంగస్వామి,మురళి,రామకృష్ణ రెడ్డి, ఎన్ హెచ్ఎఐ అధికారులు, తహశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పగలే వెన్నెల

విశాలాంధ్ర-రామాపురం:మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన వీధిదీపాలు పగలే వెన్నెల అనుసంధాంగా వీధిదీపాలు రాత్రి పగుళ్లుగా వెలుగుతూనే ఉన్నాయి. మండలంలో దశాబ్దాల కాలంగా కేంద్ర ప్రభుత్వం ధీన్ దయాల్ పథకం కింద గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేశారు. కానీ వీటికి పగులు పూట ఆఫ్ చేసే పద్ధతి లేకపోవడంతో నిరంతర పయంగా వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. విధి పాలు పగలు పూట వెలగడంతో కరెంటు భారం ప్రజలపై ఉందని గ్రామస్తులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పగలు పూట గ్రామాల్లో విధిది పాలు వెలగడంతో వీటి భారం తమపై పడుతుందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండల వ్యాప్తంగా 20 వేలు పైగా దీపాలు గ్రామాల్లో ఏర్పాటు చేశారని తెలిసింది. జగన్నన కాలనీలలో ఏలాంటి వీధీ దీపాలు లేక మబ్బులోని ఉన్నట్లు జగన్నన కాలనీవాసులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని జగనన్న కాలనీలకు వీధి దీపాలు. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పలు గ్రామాల జగనన్న కాలనీలా ప్రజలు కోరుతున్నారు.

ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి

విశాలాంధ్ర - రాజంపేట:రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీ మిథున్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆలకేపాటి అమర్నాథ్ రెడ్డి మండల పరిధిలోని మందపల్లి పంచాయతీ లోని వడ్డిపల్లి, అరుంధతివాడ, శేషమాంబపురం పంచాయతీ లోని బాలిరెడ్డి గారి పల్లె, కోపురాజు పల్లె గ్రామాలలో పర్యటించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలకు సంబందించిన పుస్తకాలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మూడు సంవత్సరాల పాలన అనంతరం గడపగడపకు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఎమ్మెల్యే నుంచి వాలంటీర్ వరకు నేరుగా ప్రజల చెంతకే వెళ్ళి ప్రజలను పలకరించడం జరుగుతోందని అన్నారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. బాజిరెడ్డిగారి పల్లి, కోపురాశి పల్లి గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, రహదారులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా తప్పకుండా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ఆకేపాటి మురళి రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి పంట ఈక్రాప్‌లో నమోదు కావాలి

విశాలాంధ్ర-లింగాల: ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన ప్రతి పంట ఈ క్రాప్‌లో నమోదు కావాలని ఏడీఏ అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పట్ల గ్రామంలో గురువారం ఆయన క్షేత్రస్థాయిలో ఈ క్రాప్ నమోదు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రబుత్వం అందించే రాయితీలు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా ఇలా ఏ పథకం వర్తించాలన్నా కూడా ఈక్రాప్‌ను ఆధారం చేసుకుంటారన్నారు. కాబట్టి సిబ్బంది చాలా జాగ్రత్తగా ఒక్క సర్వే నంబరు కూడా మిస్‌కాకుండా ఈక్రాప్‌లో రైతుల వివరాలను నమోదు చేయాలని ఆయన సూచించారు. రైతులు కూడా వారి పంట వివరాలను అధికారులకు తెలియజేసి ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు., కార్యక్రమంలో ఏఓ రమేష్, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి క్రీడాపోటీలు

విశాలాంధ్ర-లింగాల: మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయ సిబ్బందికి గురువారం లింగాలలో క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహశీల్దార్ లక్ష్మినారాయణలు మాట్లాడుతూ వేముల మండలం వేల్పుల గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయం నిర్మించి ఏడాది పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని సచివాలయాలల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. బాడ్మింటన్, కబడ్డీ, టెన్నికాయిట్, క్రికెట్, రన్నింగ్, ముగ్గులపోటీలు, షాట్‌పుట్ తదితర క్రీడాపోటీలను నిర్వహించారు. ఎస్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు మీటర్లు కావాలంటే అనుమతులా

విశాలాంధ్ర-బద్వేల్ : కరెంటు మీటర్లు కావాలంటే అనుమతులు కావాలా అంటూ తక్షణం బద్వేల్‌లో మాత్రమే ఉన్న ఈ విధానమును రద్దుచేసి పేదల పక్షాన నిలవాలని 33వ వార్డు కౌన్సిలర్ మిత్తి కాయల సునీత ప్రజల పక్షాన నేటి మున్సిపల్ పురపాలక సంఘం అత్యవసర సమావేశంలో తమ వాణిని వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 175 నియోజకవర్గాలలో కరెంటు మీటర్లకు ఎన్‌ఓసీ అడిగినది మన బద్వేల్ మున్సిపాలిటీలో తప్ప ఏ నియోజకవర్గంలో, ఏ నగర కార్పొరేషన్‌లో కూడా లేదని అన్నారు. ఈ విధానం వలన పెద్ద పెద్ద నాయకులకు డబ్బున్న వారు ఎన్‌ఓసీ తెచ్చుకుంటున్నారు తప్ప పేదలకు కరెంటు మీటర్ కావాలి అంటే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి తిరిగి ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. తక్షణం బద్వేల్ లో మాత్రమే ఉన్న కరెంటు మీటర్లకు ఎన్‌ఓసీ అనే విధానాన్ని రద్దుచేసి పేదల పక్షాన నిలవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ వాకమాళ్ళ రాజగోపాల్ రెడ్డికి అందించారు.

స్టేట్ సెక్రెటరీకి ఘన సన్మానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారతీయ జనతా పార్టీ స్టేట్ సెక్రటరీ సీనియర్ నాయకులు రెండవ పర్యాయము ఏకగ్రీవంగా ఎన్నికైన నాగోతు రమేష్ నాయుడు మొదటిసారి గురువారం రైల్వేకోడూరు సందర్శించిన సందర్భంగా శ్రీ భుజంగేశ్వర ఆలయంలో కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో రమేష్ నాయుడుకు పూలమాల వేసి ఘనంగా సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయప్రకాష్ నారాయణ వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, వరికూటి మల్లికార్జున,అయపాటి గౌరీ కుమార్, సుబ్బరాయుడు, గడికోట సోమశేఖర్ చౌదరి తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

చంద్రయాన్ విజయంపై విద్యార్థులచే భారీ ర్యాలీ

విశాలాంధ్ర- సంబేపల్లె : చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన చంద్రయాన్ 3 విజయంపై సంబేపల్లి మండల కేంద్రంలో గురువారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం నుండి ప్రారంభమై కడప చిత్తూరు జాతీయ రహదారి గుండా కొనసాగింది. "జయహో భారత్", "మేరా భారత్ మహాన్" అంటూ ప్లకార్డులు, జాతీయ పతాకాలను, వివిధ శాస్త్రవేత్తల చిత్రాలను చేతబట్టి విద్యార్థులు నినాదాలు చేశారు. బస్టాండ్ కూడలిలో మానవహారంగా నిలబడి చంద్రునిపై భారత ఖ్యాతిని నిలిపిన ఇస్రో శాస్త్రవేత్తలకు విజాయాభినందనలు తెలియజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ అంచల రామచంద్ర మాట్లాడుతూ చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరిన మొదటి దేశం మనదైనందుకు గర్విస్తూ, ఇందుకు కృషి చేసిన శాస్త్రవేస్తలందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ రోజు శాస్త్రవేత్తలు యొక్క కృషి పలితమే మన యొక్క శక్తి సామర్థ్యాలను ప్రపంచ దేశాలకు తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు ప్రతాపరెడ్డి ఏర్పాటుచేసిన బ్యాండ్ మేళాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన చంద్రయాన్ 3 నమూనా పలువురిని ఆకర్షించాయి. స్థానిక టైలర్ పాటూరి సురేంద్ర విద్యార్థులందరికీ మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, ఎంపీటీసీ భద్రయ్య, పంచాయతీ సెక్రెటరీ రవినాథ్, ఎస్సై మహమ్మద్ షరీఫ్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.